TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 82 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, ఫిబ్రవరి 22, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## విశాఖలోని శారదాపీఠంలో సీఎం జగన్

- రాజశ్యామల యాగం పూర్ణాహుతిలో పాల్గొన్న సిఎం
- స్వాగతం పలికిన మంత్రులు, అధికారులు

**విశాఖపట్టణం,ఫిబ్రవరి21(పీపుల్స్ మోటివేషన్):**

విశాఖలోని శారదాపీఠం వార్షికోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారి దీక్షాపీఠం వద్ద పూజలు చేశారు. అమ్మవారి యాగం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్యస్వామిని కూడా దర్శించుకున్నారు. శారదా పీఠంలో ఉత్తరాధికారి స్వాత్మానంద సరస్వతి, పీఠాధిపతి స్వరూపా నందేంద్ర సరస్వతిలను కలుసుకుని, వారితో కాసేపు మాట్లాడారు. తొలుత శారదాపీఠం చేరుకున్న జగన్ కు మంత్రులు బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తదితరులు స్వాగతం పలికారు. శారదా పీఠంలో రాజశ్యామల యాగం పూర్ణాహుతిలో ఏటా పాల్గొటున్నారు. మన్యుసుక్త హోమం పూర్ణాహుతి కార్యక్రమం లో సీఎం జగన్ పాల్గొన్నారు. శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదాలు పొందారు. అలాగే రాజశ్యామల అమ్మవారికి సీఎం జగన్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజ్యశ్యామల అమ్మవారి యాగం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ శారద స్వరూప రాజ్యశ్యామల అమ్మవారి ఉత్సవ విగ్రహాలను దర్శించు కున్నారు. రాజ శ్యామల అమ్మవారి దీక్ష పీఠం వద్ద పూజలో పాల్గొన్నారు. శ్రీ శారదా పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతితో కలిసి రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఇక్కడే ఉన్న వనదుర్గ అమ్మవారిని కూడా దర్శించుకున్నారు. శారదాపీఠం లో ఉత్తరాధికారి స్వాత్మానందం సరస్వతి... పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతిలను కలిసారు. శారదాపీఠం చేరుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మంత్రులు బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ధర్మాన కృష్ణ దాస్,. వెస్ట్ ఇంచార్జ్ ఆడారి ఆనంద్ కుమార్ స్వాగతం పలికా రు. విశాఖ విమానాశ్రయం నుంచి నేరుగా శారదా పీఠానికి సీఎం జగన్మోహన్ రెడ్డి చేరుకున్నారు దాదాపు గంట పాటు పీఠంలోని పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## జాతీయ రాజకీయాలపై అనాసక్తి

- మోడీకి వ్యతిరేకంగా అడుగేయని అధికార, విపక్షం

**అమరావతి,ఫిబ్రవరి21(పీపుల్స్ మోటివేషన్):**

దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేకంగా ఆందోళనలు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నా ఎపిలో మాత్రం ఎక్కడా సందడి కానరావడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఉనికి నామమాత్రమే అయినప్పటికీ కేంద్రంలో ఉన్న ఆ పార్టీ ప్రభుత్వ సహకారాన్ని అధికార వైసిపి, విపక్ష టిడిపి నేతలు నాయకులు కోరుకుంటున్నారు. కేసుల నుంచి బయటపడటానికి జగన్‌రెడ్డికి కేంద్రం

(మిగతా 2వ పేజీలో..)



## డిఎస్సీపై హైకోర్టు స్టే

- ఎస్‌జిటి పోస్టులకు బిఎడ్ అనుమతులపై అభ్యంతరం
- విచారణ అనంతరం స్టే విధిస్తూ ఆదేశాలు

**అమరావతి,ఫిబ్రవరి21(పీపుల్స్ మోటివేషన్):**

సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. ఆ అభ్యర్థులను అనుమతించబోమని రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. బీఈడీ అభ్యర్థులను ఎస్‌జీటీ పోస్టులకు అనుమతించడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తొలుత మంగళవారం విచారణ చేపట్టిన కోర్టు.. బుధవారానికి వాయిదా వేసింది. బీఈడీ అభ్యర్థులను అనుమతించే రూల్‌పై

(మిగతా 2వ పేజీలో..)



## సీఎం తజగన్‌తో రాజ్యసభసభ్యుల భేటీ




- ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు వెల్లడి


**అమరావతి,ఫిబ్రవరి21(పీపుల్స్ మోటివేషన్):**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ రాజ్యసభ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి బుధవారం కలిశారు. రిటర్నింగ్ అధికారి నుంచి ధృవపత్రాలు తీసుకున్న అనంతరం సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభలో ఏప్రిల్ 2వ తేదీతో ఖాళీ కానున్న మూడు స్థానాలకు నిర్వహించిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ పక్రియ మంగళవారంతో పూర్తయ్యింది. నామినేషన్లు దాఖలు చేసిన ముగ్గురు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల సంఘం ప్రకటించింది. రాజ్యసభలో రాష్ట్ర కోటాలో 11 స్థానాలు ఉన్నాయి. ఇందులో ఇప్పటికే వైఎస్సార్‌సీపీకి 8 మంది సభ్యులున్నారు. ఇప్పుడు మిగతా మూడు స్థానాలూ వైఎస్సార్‌సీపీ ఖాతాలోకి చేరాయి. దాంతో రాజ్యసభలో రాష్ట్ర కోటాకు సంబంధించిన 11 స్థానాలూ వైఎస్సార్‌సీపీ పరమయ్యాయి. టీడీపీ బలం సున్నాకు చేరింది. టీడీపీ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు.. 41 ఏళ్ల చరిత్రలో రాజ్యసభలో టీడీపీ అడ్రస్ గల్లంతవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. సీఎం జగన్ తో ఉంటేనే ఎవరికైనా రాజకీయ మనుగడ ఉంటుందని రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డిఅన్నారు. రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన ధ్రువీకరణ పత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంఖ్యా బలం లేకపోయినా టీడీపీ పోటీ చేయాలని భావించిందని తెలిపారు. కానీ తమ పార్టీ ఎమ్మెల్యేలంతా జగన్ వెంటే ఉండటంతో ఎన్నిక ఏకగ్రీవవ మయిందని పేర్కొన్నారు. 'టీడీపీని పెద్దల సభలో ఖాళీ చేశాం. మొత్తం స్థానాలను వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. తర్వాత లోక్ సభ, శాసనసభ లో కూడా క్లీన్ స్వీప్ చేస్తాం. మా పార్టీ నుండి వెళ్లిన నేతలు తిరిగివస్తున్నారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల్లో ఉండే నేతలకు రాజకీయ మనుగడ ఉండదు. సీఎం జగన్ వెంటే జనం ఉన్నారు' అని సుబ్బారెడ్డి కామెంట్స్ చేశారు.

## జనసంద్రంగా మారిన మేడారం

- దారులన్నీ అటే అన్నట్లుగా ప్రజల కదలిక

**ములుగు,ఫిబ్రవరి21(పీపుల్స్ మోటివేషన్):**



మేడారం జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా అక్కడి జనసందోహం అడుగులు వేస్తున్నారు. నేడు మహాజాతర ప్రారంభం సందర్భంగా సమ్మక్క-సారలమ్మల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.కాగా మేడారం మహాజాతరకు

(మిగతా 2వ పేజీలో..)



## మీరు సిద్ధం అంటే...మేం యుద్ధమే

- వచ్చే ఎన్నికల్లో మనదే విజయం
- జగన్ తీరుతో రాష్ట్రం అధోగతి
- అభివృద్ధి కోసమే బిజెపికి మద్దతు
- జగన్ విష సంస్కృతిని నాటారు
- కులాల మధ్య చిచ్చు పెట్టి ఆనందిస్తున్న జగన్
- భీమవరం సభలో జనసేనాని పవన్ కళ్యాణ్

**భీమవరం,ఫిబ్రవరి21(పీపుల్స్ మోటివేషన్):**

వచ్చే ఎన్నికల కోసం సీఎం జగన్ సిద్ధం అంటున్నారని.. తాము మాత్రం యుద్ధం అంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోతుందని.. అందుకు వారు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మనం గెలుస్తున్నామని.. గెలిచి తీరుతున్నామని ప్రభుత్వాన్ని స్థాపిస్తామని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. భీమవరం నియోజకవర్గ నాయకులతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహించారు. కుటుంబాలను విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని.. మనుషులను విడగొట్టడం ఆయనలో ఉన్న విష సంస్కృతి అని అన్నారు. వివిధ కులాలు కొట్టుకు చావాలనేదే జగన్ నైజం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చాలా కష్టపడి రూ.వేల కోట్లు సంపాదించి పెడితే.. జగన్ తన చెల్లెలికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇద్దరు బిడ్డలకు వైఎస్ సమానంగా పంచి ఇస్తే.. అందులో చెల్లికి వాటా ఇవ్వలేదని అన్నారు. అది చాలా బాధ కలిగించే అంశం అని అన్నారు. వైఎస్ షర్మిలకు సాక్షి పేపర్, భారతి సిమెంట్‌లో వాటాలు ఇవ్వనే లేదని అన్నారు.సొంత చలలెలికే అన్యాయం చేసిన వాడు.. మనకేం చేస్తారని ప్రశ్నించారు. తాను ఎవరినైనా నమ్మితే చిత్తశుద్ధితో పని చేస్తానని..

(మిగతా 2వ పేజీలో..)



## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## జనసంద్రంగా మారిన మేడారం



(మొదటి పేజీ తరువాయి)

సర్వం సన్నద్ధమైంది. బుధవారం సారలమ్మర రాకతో నాలుగు రోజుల జాతర షురూ అయ్యింది. ఈ మేరకు తెల్లవారుజాము నుంచే తల్లి కొలువైన కన్నెపల్లిలో కార్యక్రమాలు మొదలయ్యాయి. పొద్దున్నే సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి అలికి ముగ్గులతో అలంకరించారు. ప్రధాన పూజారి అయిన కాక సారయ్య పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆదివాసీ పూజారులు రహస్య పూజలు చేస్తారు. ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది. తర్వాత సారలమ్మను (సారయ్య రూపంలో) ఆలయం నుంచి గ్దదెల వైపు పూజారులు తీసుకొస్తారు. రాత్రి పగిడిద్దరాజు, గోవిందరాజులను కూడా గద్దెలపైకి తీసుకొస్తారు. మహాజాతర మొదలవనున్న వేళ మేడారం ఇప్పటికే జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.సమ్మక్క గారాల బిడ్డ అయిన సారలమ్మ ధైర్యానికి, వీరత్వానికి, త్యాగానికి ప్రతీక. 12వ శతాబ్దాంలో తమ గిరిజన ప్రాంతాన్ని కాపాడుకునేందుకు కాకతీయలతో సారలమ్మ యుద్ధం సాగించిన తీరును, వీరమరణం ద్వారా ఆమె త్యాగాన్ని భక్తులు స్మరించుకుంటూ దైవంగా కొలుస్తారు. తల్లిని మొక్కితే సంతానం ప్రాప్తిస్తుందని, రుగ్మతలు పోతాయని భక్తుల విశ్వాసం. ఫలితంగా మేడారానికి సాగుతున్న సమయంలో సారలమ్మకు కన్నెపల్లిలో భక్తులు ఎదురెళ్లి మంగళహారతులు ఇస్తారు. సంతానం కలగాలని, సమస్యలు తీరాలని తడి బట్టలతో భక్తులు వరం పడతారు.

## నెల్లూరు జిల్లాలో వైసీపీకి మరో షాక్

- ఎంపీ వేమిరెడ్డి వైసీపీకి రాజీనామా

**అమరావతి,ఫిబ్రవరి21(పీపుల్స్ మోటివేషన్):**


వైసీపీకి పార్టీ ఆవిర్భావం నుంచి కంచుకోటగా ఉన్న జిల్లాల్లో ఉమ్మడి నెల్లూరు ఒకటి. 2019 ఎన్నికల్లో ఆ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం అన్ని ఎమ్మెల్యే స్థానాలను కైవసం చేసుకుంది. కానీ 2024 ఎన్నికల ముందు జిల్లాలో ఎన్నడూ లేని పరిస్థితులను వైఎస్ఆర్‌సీపీ ఎదుర్కొంటోంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో వైసీపీకి తొలి షాక్ తగిలింది. కచ్చితంగా గెలవాల్సిన ఓ ఎమ్మెల్సీ స్థానంలో ఓడిపోయింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం రాంనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విప్ ను ధిక్కరించి టీడీపీ అభ్యర్థికి ఓటేశారని వైసీపీ అధిష్టానమే ఆరోపించింది. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇలా ముగ్గురు బలమైన నేతలు పార్టీకి దూరమయ్యారు. ఆ ముగ్గురు నేతలు టీడీపీలో చేరిపోయారు. ఇక ఇప్పుడు రాజ్యసభ సభ్యుడు, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీని వీడారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో నెల్లూరు లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని ఆయన భావించారు. తన మనసులోని మాటను బహిరంగంగానే బయటపెట్టారు. కానీ వైసీపీ అధిష్టానం నుంచి ఆయనకు ఎంపీ సీటుపై భరోసా రాలేదు. సీఎం వైఎస్ జగన్ ఈ విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని వేమిరెడ్డి సన్నిహితులు చెబుతున్న మాట. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొంతకాలంగా పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్నారు. బహిరంగంగానే ఈ విషయాలను ఆయన ప్రస్తావించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జ్‌ల మార్పు సమయంలోనూ తనతో సంప్రదించలేదనే అసంతృత్తి వేమిరెడ్డిలో ఉందని ఆయన అనుచరులు చెబుతున్నారు. పేరుకే వైఎస్ఆర్ సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా ఉన్నానని ఆయన భావిస్తున్నారని తెలుస్తోంది.అందుకే పార్టీకి గుడ్ బై చెప్పారు వేమిరెడ్డి. పార్టీని వీడకుండా ఉండేందుకు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో వైసీపీ పెద్దలు చర్చలు జరిపారు. కానీ ఆయన పార్టీని వీడాలనే నిర్ణయించారు. తన నిర్ణయాన్ని ఇప్పుడు అధికారికంగా ప్రకటించారు. వైసీపీ సభ్యత్వానికి, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆ లేఖను సీఎం వైఎస్ జగన్ పంపారు. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## శ్రీశైల క్షేత్రంలో వైభవంగా ముగిసిన మహాకుంభాభిషేకం

**నంద్యాల,ఫిబ్రవరి21(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీశైల క్షేత్రంలో మహాకుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా ముగిసాయి. ఈనెల 16న ప్రారంభమైన ఉత్సవాల చివరి రోజు బుధవారం కంచికామకోటి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతీ, శ్రీశైల జగద్గురు పీఠాధిపతులు చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య, పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీ, కాశీ పీఠాధిపతి మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్చ మహాస్వామి పాల్గొని పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాలయంలో శివాజీగోపుర పునర్మిర్మాణం, ఉ పాలయాల పునరుద్ధరణ, శివలింగ, నందీశ్వరుల ప్రతిష్టాపన, మహాకుంభాభిషేకం నిర్వహించారు. కుంభాభిషేకం నిర్వహణ వల్ల చతుర్విధ పురుషార్థసిద్ధి, మానసిక ప్రశాంతత, అధ్యాత్మిక పరిపుష్టి, ఆయుర్వృద్ధి, కీర్తి జయం కలుగుతాయని, శారీరక, మానసిక వ్యాధులు నశిస్తాయని, సకల ఆపదలు తొలుగుతాయని పీఠాధిపతులు అన్నారు.

# మీరు సిద్ధం అంటే...మేం యుద్ధమే





(మొదటి పేజీ తరువాయి)

అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటామని అన్నారు. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం ఉన్నప్పుడే.. నిజమైన అభివృద్ధి ఉంటుందని అన్నారు. అప్పులు తెచ్చి బటన్లు నొక్కడం ఎందుకని.. అభివృద్ధి పనులు చేసేందుకుబటన్లు నొక్కాలని సూచించారు. ' జీరో బడ్జెట్ పాలిటిక్స్ అనేవి ఈ రోజుల్లో కుదరవు. 2019 ఎన్నికల్లో నేను ఆ మాట అన్నట్లుగా చెబుతున్నారు. ఎన్నోసార్లు చెప్పాను నేను ఆ మాట అనలేదు. ఎన్నికల సంఘం కూడా ఎన్నికల ఖర్చును రూ.45 లక్షలకు పెంచింది. డబ్బులు ఖర్చు చేయకుండా ఈ రోజుల్లో కుదరదు. ఎవరికి భోజనాలు పెట్టకుండా రాజకీయాలు చేసేద్దామంటే అవదు. నాకైతే అభిమానులు వస్తారు. నాయకులకు ఇంత ముందు చెప్పా. డబ్బులు ఖర్చు పెట్టాల్సిందే. ఓట్లు కొనడంపై మీ నిర్ణయం మీదే. అందరూ దానిపై వేల కోట్లు ఖర్చు పెట్టి.. సైలెంట్ గా ఉంటారు. కనీసం 2029 తర్వాతైనా డబ్బులతో ఓట్లు కొనలేని రాజకీయం రావాలి. అప్పుడు నిజమైన డెవలప్ మెంట్ జరుగుతుందన్నారు. సమాజాన్ని కలిపే వారినే జనం గుర్తు పెట్టుకుంటారు. ప్రాణత్యాగం చేయడం వల్లే పొట్టి శ్రీరాములును గుర్తు పెట్టుకుంటాం. వైకాపా ఎమ్మెల్సీ అతడి కారు డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశాడు. అనంతబాబు జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు బాస్ ఈజ్ బ్యాక్ అన్నారు. సమాజానికి మనం ఏది ఇస్తే అదే మనకు తిరిగివస్తుంది. చర్యకు ప్రతిచర్య తప్పకుండా ఉంటుంది. దళిత కులాల నుంచి దామోదరం సంజీవయ్య వంటి వారు రావాలి. మంచి ప్రవర్తన వల్లే బాలయోగిని అందరూ గౌరవిస్తారు. నేను ఎవరినైనా నమ్మితే చిత్తశుద్ధితో పనిచేస్తా. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటా. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం ఉన్నప్పుడే.. నిజమైన అభివృద్ధి ఉంటుంది. అప్పులు తెచ్చి బటన్లు నొక్కడం ఎందుకు? అభివృద్ధి పనులు చేసేందుకు బటన్లు నొక్కాలి. ఏ ప్రభుత్వం వచ్చినా పథకాలు కొనసాగించాల్సిందేనని జగన్ అన్నారు. సంక్షేమ పథకాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయి. గత ఎన్నికల్లో ఓడిపోయాక మరింత బలపడ్డాం. మీరు సిద్ధం అంటే.. మేం యుద్ధం అంటాం. నన్ను ఎక్కడైనా ఆపాలని చూస్తే మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తా. తీవ్ర అప్పుల్లో కూరుకుపోయిన ఏపీని రక్షించాలి.మనకు ధైర్యం ఉంది.. పోరాటం చేస్తాం. కానీ, ఓట్లు వేయించుకోవడం తెలియలేదు. అందుకే ఈసారి ఓట్లు చీలకూడదని పిలుపునిచ్చా. రాష్ట్రానికి మంచి జరగాలనే పొత్తుల కోసం ప్రయత్నించా. తెదేపా, భాజపా, జనసేన కలిస్తే మనల్ని ఏ శక్తి ఆపలేదు' అని పవన్ అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే జనసేన ఇతర పార్టీలతో పొత్తు కుదుర్చుకుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. టీడీపీ - జనసేనతోపాటు బీజేపీతో పొత్తు కుదుర్చుకునేందుకు తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని పవన్ వ్యాఖ్యానించారు.'ఎన్నికల్లో ప్రతిపక్ష ఓటు చీలితే సీఎం జగన్ లాభపడతారు. ఇది జరగకుండా ఉండేందుకే పొత్తుకు నిర్ణయించాం. అయితే అది అంత సులభంగా జరగలేదు. పొత్తు కోసం వెళ్లిన నేను జాతీయ నాయకత్వంతో ఎన్ని తిట్లు తిన్నానో నాకు తెలుసు. వాళ్లను ఒప్పించడానికి చాలా కష్టపడ్డాను. అనేక అవమానాలకు గురయ్యాను. స్వలాభం కోసం పొత్తును ఆశించలేదు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎంత దూరమైన వెళ్తాను. అందుకే తిట్టినా భరించాను. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఉండాలని కోరుకుంటున్నా' అని పవన్ వెల్లడించారు. 'టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి రాగానే అభివృద్ధి చేస్తూ.. సంక్షేమాన్ని కొనసాగిస్తుంది. మాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. కొందరికి భయపడే వ్యక్తిత్వం నాది కాదు. ప్రజారాజ్యం పార్టీకి 18 సీట్లొచ్చినా నిలబెట్టుకోలేకపోయాం. జనసేనకు సీట్లు రాకపోయినా ఏళ్లుగా నిలబెట్టుకుంటూ వస్తున్నాం. నేను గాజువాకతో పాటు మరోచోట పోటీ చేయాలని అనుకుంటున్నాను. భీమవరంలో పోటీ చేయాలని కొందరు ఆహ్వానించారు. ప్రజలకు మాట ఇచ్చే ముందే బాగా ఆలోచిస్తా. మాట ఇచ్చాక ఆరునూరైనా నెరవేర్చేంతవరకు శ్రమిస్తూనే ఉంటాను. జగన్ తనను ఒంటరి వాడిని చేశారని అంటున్నారు. అందరినీ పీడించిన నువ్వు ఒంటరివాడివెలా అవుతావు. వైసీపీకి 50 సీట్లు కూడా కష్టమని కొందరు బెట్టింగ్లు వేస్తున్నారు. మీరు సిద్ధమంటే నేనూ యుద్దానికి సిద్ధమే' అని పవన్ స్పష్టం చేశారు.

# డిఎస్సీపై హైకోర్టు స్టే

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం స్టే విధిస్తూ ఆదేశాలు జారీచేసింది. మంగళవారం జరిగిన విచారణలో ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్‌జీటీ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. హాల్ టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వొద్దని అభ్యర్థించారు. హాల్ టికెట్లను ఈనెల 22 నుంచి జారీచేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టి తాజా ఆదేశాలు ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి విడుదలచేసిన ఏపీ డీఎస్సీ-2024కు సంబంధించి సెకండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు 'స్టే' విధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది బీఈడీ అభ్యర్థులు ఎస్‌జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు చెల్లింపు గడువు కూడా ఫిబ్రవరి 21తో ముగియనుంది, ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తుల సమర్పణకు గడువు ఉంది. కోర్టు నుంచి స్టే ఆర్డర్ వచ్చిన నేపథ్యంలో బీఈడీ అభ్యర్థులకు ఎస్‌జీటీ పోస్టులకు దూరంగా పెట్టనున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు ఫీజు రూ.750 చెల్లించిన బీఈడీ అభ్యర్థులకు ప్రభుత్వం ఫీజులను తిరిగి వాపసు చేయనుందా లేదా అనేది తెలియాల్సి ఉంది. కోర్టు ఆదేశాలతో ఇప్పటివరకు ఎస్‌జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకోలేకపోయిన బీఈడీ అభ్యర్థులు ఇక దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరంలేకుండా పోయింది. బుధవారం జరిగిన విచారణలో ఎస్‌జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని హైకోర్టు ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. హాల్‌టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని అభ్యర్థించారు. హాల్‌టికెట్లను ఫిబ్రవరి 22 నుంచి జారీచేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ధర్మాసనం విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఇక బుధవారం విచారణ ప్రారంభంకాగానే.. స్టే విధిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ టెట్ స్కోర్ తాజా సమాచారాన్ని బుధవారం(ఫిబ్రవరి 21న) సాయంత్రంలోగా అప్‌డేట్ చేసుకునేందుకు గడువు ఇచ్చినట్లు గురుకుల పాఠశాలల నియామక బోర్డు ఫిబ్రవరి 20న ఒక ప్రకటనలో తెలిపింది. గడువు ముగిసిన తరువాత ఈ పోస్టులకు 1:2 నిష్పత్తిలో మెరిట్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసి వారి సర్టిఫికెట్లను పరిశీలిస్తామని వివరించింది. అనంతరం 4,020 పోస్టులకు ఎంపికైన వారి వివరాలను వెల్లడించనుంది. డీఎస్సీకి దరఖాస్తు చేసేందుకు వెళ్లిన అభ్యర్థులు సర్వర్ సమస్య తలెత్తడంతో ఇంటర్నెట్ కేంద్రాల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ముగుస్తుండటంతో.. ఎక్కువ మంది ఫిబ్రవరి 20న దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో సర్వర్ సమస్య తలెత్తి వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. హడావుడిగా ప్రకటన చేయడం, షెడ్యూల్ ఇవ్వడంతోనే ఈ తరహా సమస్యలు వస్తున్నాయని అభ్యర్థులు పలువురు వాపోతున్నారు. దరఖాస్తుకు వారం మాత్రమే గడుగు ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# జాతీయ రాజకీయాలపై అనాసక్తి

(మొదటి పేజీ తరువాయి)

అండ అవసరం. అందుకే ఆయన కేంద్రంతో పోరాడే స్థితిలో లేరని విమర్శలు ఉన్నాయి. గత నాలుగున్నరేళ్ల కాలంలో ఎక్కడా ఆయన కేంద్రంతో తగవు పడలేదు. ఏకకాలంలో జగన్‌రెడ్డితో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో పోరాడే పరిస్థితుల్లో చంద్రబాబు లేరు. గత ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీపైకి వ్యతిరేకంగా వెళ్లి ప్రస్తుత దుస్థితి కొనితెచ్చుకున్నామని తెలుగుదేశం నాయకులు బలంగా నమ్ముతున్నారు. ఈ కారణంగా బీజేపీ అనుకూల, వ్యతిరేక వైఖరి విషయంలో చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రధాన ప్రత్యర్థి జగన్‌రెడ్డిని వదిలేసి బీజేపీతో యుద్ధం చేయడం వల్ల తగిన మూల్యం చెల్లించుకోవలసి వచ్చిందని చంద్రబాబు మదనపడుతున్నట్లు పార్టీ ఆంతరంగికులు చర్చించుకుంటున్నారు. జాతీయ రాజకీయాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఇక్కడ దెబ్బతినడం చంద్రబాబుకు ఇష్టం లేదు. జగన్ పాలసీ కూడా ఇలాగా ఉంది. అందుకే చంద్రబాబు, జగన్ ఇద్దరూ జాతీయ రాజకీయాల వైపు చూడడం లేదు. ఇదే కోవలో జాతీయ రాజకీయాల ఊసెత్తకుండా ఒడిషా సిఎం నవీన్ పట్నాయక్ నిశ్చింతగా ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ఇప్పటికే ఎపిలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్య కేసులో అధికార వైసిపి, విపక్ష టిడిపిల మధ్యపరస్పర ఆరోపణలు వస్తున్నాయి. సీబీఐ ఎట్టకేలకు చార్జిషీటు దాఖలు చేసింది. సీబీఐ చార్జిషీటుపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటిస్తూనే వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అని అధజకారపార్టీ వారు విమర్శలు చేస్తున్నారు. మరోవైపు రఘురామరాజు జగన్‌కు బెయిలు రద్దు చేయాలని వేసిన పిటిషన్‌పై విచారణ సాగుతోంది. మొత్తంగా ఎపిలో రాజకీయనేతలు జాతీయరాజకీయాలపై ఆసక్తిగా లేరనేచెప్పవచ్చు. కాంగ్రెస్,కమ్యూనిస్టులు కూడా స్థానిక సమస్యలపైనే ప్రధానంగా పోరాడుతున్నారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । ఫిబ్రవరి । 22 । 2024



# రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్లకు ఎదురవుతున్న సమస్యలపై స్పెషల్ డ్రైవ్







**కర్నూలు, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**

కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్టులోని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్లకు రవాణా వ్యవస్థలో ఎదురైతే ఇబ్బందులపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సిహెచ్. వెంకట నాగ శ్రీనివాసరావు, శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజన సేవల అధ్యక్షుడు ఎం. వెంకట హరినాథ్, ఆర్టీవో ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలని వాటిపై స్పెషల్ డ్రైవ్ కల్పించారు, అలాగే 18 ఏళ్ల నిండిన వాళ్ళు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కచ్చితంగా కలిగి ఉండాలని, అలా లేని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ అధికారులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూర్ శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఏవీఎస్ఓ గా పత్తికొండవాసి బాధ్యతలు

**పత్తికొండ, ఫిబ్రవరి 21, (పీపుల్స్ మోటివేషన్):**



పత్తికొండ పట్టణానికి చెందిన యాలాటి సతీష్ కుమార్ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ఏవీఎస్ఓ (అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్) గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య - ఏపీడబ్ల్యూజేయు



**బేతంచర్ల, ఫిబ్రవరి 21 ( పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలోని పాత బస్టాండ్ నందు మంగళవారం నిరసన కార్యక్రమంలో కర్నూల్ లోని ఈనాడు కార్యాలయం, మద్దికెరకు చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి వీరశేఖర్ పై వైసిపి గుండాలు దాడులు చేయడం హేయమైన చర్య, ఇలా నిరంతరం జర్నలిస్టులపై దాడులు నిర్వహించడం దురదృష్టకరమని ఏపీడబ్ల్యూజేయు నాయకులు గజమెత్తారు. ఈ నిరసన కార్యక్రమం ఏపీడబ్ల్యూజేయు సీనియర్ నాయకుడు వెంకట రాముడు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ ఎల్లా నాగయ్య,సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, సీపీఎం సీనియర్ నాయకులు ఎల్లయ్య లు మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం నిరంతరం విలేకరులపై దాడులు పాల్పడుతూనే ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి తీరని మచ్చని,దాడికి పాల్పడిన నిందితులపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమవ్వడంతో దీన్ని జీర్ణించుకోలేక విలేకరులపై దాడులు చేసి తమ ప్రభుత్వ అసమర్థతను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గపు చర్య అంటూ ధ్వజమెత్తారు. ఈ నిరసన కార్యక్రమంలో విలేకరులు లక్ష్మయ్య,బండ రాముడు,వెంకటేశ్వర గౌడ్, కత్తి, సుబ్బరాయుడు,పోల నాగరాజ్,లంక సుబ్బా రాయుడు,టిడిపి నాయకులు రవీంద్ర నాయక్, జాకిర్ల బేగ్, షేక్షావలి, తిరుమలేష్ చౌదరి, మేకల నాగరాజ్,రూబెన్, కౌన్సిలర్స్ అంజి, రామ గోపాల్, నాయకులు టైలర్ రాముడు, మాధవ్,గూటం శివ,జనసేన చల్లా మద్దిలేటి,టిడిపి, సిపిఐ ,సిపిఎంజన సేన, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గళంపై దాడులా

- **దేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా పై దాడులు చేయడం తగదు...**
- **మీడియా సంస్థలు, విలేకరులపై దాడులు చేసేవారిని కఠినంగా శిక్షించాలి**
- **రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, రాయల్ కాప్స్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రల యువ పొలిటికల్ అధ్యక్షులు అంగం శివ రాయల్(జర్నలిస్ట్)**



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 22 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్):-**

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులు, మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం తగదని, వెంటనే అలాంటి వారిని శిక్షించాలని రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, రాయల్ కాప్స్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల యువ పొలిటికల్ అధ్యక్షులు అంగం శివ రాయల్(జర్నలిస్ట్) డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం గూడూరు సంజీవ రాయుడు మాట్లాడుతూ ఇటీవల అనంతపురం జిల్లా రాప్తాడు లో సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ పైన, గత మంగళవారం కర్నూల్ లో ఈనాడు కార్యాలయంలో వైసీపీ మూకలు దాడులు చేశారన్నారు. వెంటనే వారిని శిక్షించాలన్నారు. రోజు రోజుకు విలేకరులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ప్రశ్నించే గళం పై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా పై దాడులు చేయడం తగదన్నారు. వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. మీడియా సంస్థలు, విలేకరులపై దాడులు చేసే వారిని కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు కొత్త చట్టాలు తేవాలని, లేని పక్షంలో పెద్ద యెత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయల్ కప్స్ మండల అధ్యక్షులు బండి రామచంద్రుడు, ఆళ్లగడ్డ అధ్యక్షులు రాజారాం, టౌన్ ప్రెసిడెంట్ వరద జగదీష్, రుద్రవరం మండలం అధ్యక్షులు రమణ చిన్న పెద్దయ్య, రాయల్ కప్ సభ్యులు విలేకరులు పాల్గొన్నారు.

## ఈనాడు కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలి -బి జె పి


**డోన్, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**



ఈనాడు కార్యాలయం పై వైసీపీ గుండాలు చేసిన దాడి ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి గా పరిగనించి ఫాస్ట్ ట్రాగ్ కోర్ట్ ద్యారా వెంటనే శిక్షంచాలని బిజెపి నాయకులు ఆర్ డి ఓ కార్యాలయం నందు ఏఓ వారికి వినతి ప్రత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శి వడ్డే మహారాజ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర ఆచారి, ఆర్ కే రెడ్డి ప్యాపిలి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు సంచార జాతుల జిల్లా అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయం పై శిక్షణ

**కర్నూలు, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**



రానున్న పార్లమెంటు, శాసనసభ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల నివేదికలు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ప్రకారం పకడ్బందీగా సిద్ధం చేయాలని జిల్లా నోడల్ అధికారి కే.రమేష్ బాబు మరియు యెన్.రామాంజినేయులు శిక్షణార్థులకు సూచించారు.కలెక్టర్ ఆదేశాల ప్రకారం బుధవారం ఉదయం నగరంలోని జిల్లా పరిశ్రమల కేంద్రం, కర్నూలు సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయము గురించి అసిస్టెంట్ ఎక్స్ పెండెచర్ అబ్సర్వర్ , అకౌంటింగ్ టీం లకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యయ నోడల్ అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలు, నిబంధనల పుస్తకాలను బాగా చదువుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే వ్యయ నోడల్ అధికారులను సంప్రదించాలన్నారు.జిల్లా ఆడిట్ అధికారి ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి కే.రమేష్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల ఖర్చుల రకాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వలెన్స్, వీడియో సర్వలెన్స్, వీడియో వ్యూయింగ్, ఎక్సైజ్, అకౌంటింగ్, ఎం సి ఎం సి బృందాలు నిర్వహించవలసిన విధులను అసిస్టెంట్ ఎక్స్ పెండెచర్ అబ్సర్వర్ , అకౌంటింగ్ టీం లకు వివరించారు. ఒక్కో పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థి 95 లక్షల రూపాయలకు వరకు ఖర్చు చేయుటకు అనుమతి ఉందని, అలాగే శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయుటకు అనుమతి ఉందన్నారు. అంతకుమించి ఖర్చు చేస్తే ఆయా అభ్యర్థులు అర్హత కోల్పోతారన్నారు. 10 లక్షల రూపాయలకు మించి ఎక్కడైనా నగదు పట్టుకున్న పక్షంలో ఆదాయపుపన్ను అధికారులకు తెలియజేసి సీజ్ చేయించాలన్నారు. స్టార్ క్యాంపెనర్ వద్ద ఒక లక్ష రూపాయల వరకు ఉంచుకునేందుకు అనుమతి ఉందన్నారు.వ్యయ నోడల్ అధికారి ఎన్.రామాంజినేయులు ఈ శిక్షణ తరగతుల లో క్రింది అంశాలు వివరించారు. ఎవరైనా సరే 50 వేల రూపాయలకు మించి నగదు తీసుకెళ్తుంటే పట్టుకోవాలని 10 వేల రూపాయల విలువ చేసే బహుమతులు, వివిధ రకాల వస్తువులు కానీ ఉంటే సీజ్ చేయాలన్నారు ఎక్కడైనా అక్రమంగా నగదు గాని వస్తువులు గాని రవాణా చేస్తున్న, లేదా పంపిణీ చేస్తున్న వెంటనే ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ఈఎస్ఎంఎస్ యాప్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. అన్ని బృందాలు వారికి అప్పగించిన విధంగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. అభ్యర్థులు వారి ఖర్చులు నివేదికలను మూడుసార్లు వ్యయ పరిశీలకులకు చూపించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచార ప్రకటనలు కోసం తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ( ఎం సి ఎం సి )వద్ద ముందస్తుగా అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. చెల్లింపు వార్తలను గుర్తించి అభ్యర్థుల ఖాతాలో ఖర్చు కింద జమ చేయవలసి ఉంటుందన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో సోమశేఖర్ రెడ్డి జోనల్ మేనేజర్ ఏ.పి.ఐ.ఐ.సి, మారుతీ ప్రసాద్ జనరల్ మేనేజర్, డి.ఐ.సి, కర్నూలు వీరి ఎన్నికల వ్యయ అనుభావాలు ఎన్నికల వ్యయ సిబ్బందికి తెలియపరిచారు.



## విద్యుత్ షాక్ వల్ల యువకుడు మృతి

**దేవనకొండ, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**



కర్నూలు జిల్లా, దేవనకొండ మండలంలోని బేతపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశ పార్టీ కార్యకర్త బోయసూరి (సురేంద్ర 30 సం. వయసు) విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మృతికి చెందారు. వివరాల్లోకి వెళితే...ఈ మద్య కాలంలో అతని పొలంలో బోరు వేయడం జరిగింది. బోరు వేయించుకున్న మోటార్ కి కొత్త కనెక్షన్ తీసుకోవాలని పనిలో నిమగ్నమై ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ షర్ట్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగింది. సురేంద్రకు భార్య మరియు ఇద్దరు కుమారులు ఉన్నారు. చనిపోయిన బోయ సురేందర్ ను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ అధికారులు ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ మరియు బిజెపి మండల అధ్యక్షులు మల్లికార్జున మరియు బోర్డర్ రవికుమార్ కోరారు. ప్రజలు విద్యుత్ ప్రవాహం ఆన్లో ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

## బాల్యవివాహాలు చేయడం చెట్టరీత్యా నేరం

**డోన్, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):-**




నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని ఐసిడిఎస్ కేంద్రం నందు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల దేవి అధ్యక్షాతన డోన్ సిడిపిఓ శంషాద్ బేగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై మరియు పిల్లల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా డోన్ డిప్యూటీ తహసిల్దారు మధు సుధాకర్, డి సి పి ఓ శారద, డోన్ టౌన్ ఎస్ ఐ శరత్ కుమార్ రెడ్డి, ఆర్డిటి ఏరియా మేనేజర్, ప్రభుత్వ హోమియోపతి వైద్యురాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పుట్టుక నుంచి ప్రతి ఒక్కరికి హక్కులనేటివి స్వతహాగా రాజ్యాంగం ప్రకారం ఉంటాయని చదవడం, జీవించడం మొదలగు వారికి సంబంధించిన హక్కులను వారు స్వేచ్ఛగా పొందొచ్చు అన్నారు. అలాగే 18 సంవత్సరాల నుండి బాలికలకు బాల్య వివాహాలు చేయడం అనేది చట్టరీత్యా నేరమన్నారు, అవగాహన లేని వయసులో చాలామంది బాలికలు ప్రేమ అనే మాయలో పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇటువంటి వాటిపై అందరికీ అవగాహన కలిగించడం అందరి బాధ్యత అన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# అసంపూర్తి పనులతో హడావిడి ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజలను మోసగింపు -ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి





**డోన్, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**

డోన్ మండలం గుండాల గ్రామంలో టి.టి.డి కళ్యాణ మంటపం పూర్తి కాకుండానే ఆర్థికమంత్రి బుగ్గన ప్రారంభోత్సవం చేయడాన్ని అసంపూర్తి పనులతో ప్రారంభోత్సవాలు ఎలా చేస్తారంటూ... డోన్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తప్పు పట్టారు.డోన్ మండలం, గుండాల గ్రామంలో టిటిడి కళ్యాణ మండపంను ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ టిడిపి నాయకులతో కలిసి సందర్శించిన వారు... ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...గుండాల గ్రామంలో టిటిడి కళ్యాణ మంటపం అసంపూర్తి పనులతో రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే హడావిడి ప్రారంభోత్సవాలు చేస్తున్నారని అన్నారు. సంవత్సరం కిందట భూమి పూజ చేసి ఈ నెల 17.02.2024 తేదిన 40% పనులు పూర్తి కాలేదని ఆయిన ప్రారంభోత్సవం చేసి ప్రజలను మోసగిస్తున్నారని ఇలా ప్రారంభోత్సవాలు చేపిస్తున్నా టిటిడి అధికారులు, ఎండోమెంట్ అధికారుల పై న్యాయ పరంగా ముందుకు పోతామని అన్నారు. అదేవిధంగా ప్రారంభోత్సవం శిలాఫలకం లో మాజీ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డిని మాజీ అని పెట్టకుండా ఎమ్మెల్సీ గా పెట్టడం పై టిటిడి అధికారుల తప్పిదాలపై న్యాయ పరంగా పోతామని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డితో చెరువులు నింపే కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేయించినా కూడా ఇప్పటి వరకు చెరువులకు నీళ్ళు రాలేదని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం, డోన్ నియోజకవర్గం నుండి నేను గెలవడం ఖాయం అని, డోన్ లో హాస్పిటల్, కూరగాయలు మార్కెట్, కంబగిరి స్వామి గుడి నిర్మాణము పూర్తి చేయలేదని, అసంపూర్తితో ఉన్న పనులను పూర్తి చేసే బాధ్యత నాది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, సీనియర్ టిడిపి నాయకులు దేవరబండ వెంకట నారాయణ గౌడ్,నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ కమిటీ నాయకులు జయ్యన్న,క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి టీ ఎన్ టీ యూ సి అధ్యక్షులు అజీజ్,డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, డోన్ మండలం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, డోన్ మండలం టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కోనేటి కాశీ విశ్వనాథ్, ఐటిడిపి వినయ్ చౌదరి, తెలుగుయువత కమిటీ నాయకులు సుధాకర్ , తెలుగుయువత కమిటీ నాయకులు గోపాల్ , వేంకటేశ్వర రెడ్డి, తెలుగుయువత కమిటీ నాయకులు బబ్లూ యాదవ్,తెలుగుయువత కమిటీ నాయకులు రంగనాయకులు , వీరాంజి,తెలుగుయువత కమిటీ నాయకులు ఎర్రిస్వామి, వలిభాష, బాలకృష్ణ, రమేష్, రాంమోహన్, వేంకటేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలను వెలికి తీస్తే పత్రిక స్వేచ్ఛపై దాడులు సిగ్గు చేటు

**సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్**





**డోన్, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రజాస్వామ్య రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారి అవినీతిని వెలికి తీసిన పాపానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు కర్నూల్ నగరం నడి ఒడ్డున ఉన్న ఈనాడు కార్యాలయం పై దాడికి పాల్పడడంతో ప్రజాస్వామ్య రాష్ట్రంలో సిగ్గుచేటని తక్షణమే ఈనాడు కార్యాలయం దాడి చేసిన వైఎస్ఆర్సిపి గుండాలను, వారి అనుచరులను దాడికి ప్రేరేపించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ని తక్షణమే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని సిపిఎం పట్టణ మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, కోయిలకొండ నాగరాజు, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులపై, పత్రికా స్వేచ్ఛపై దాడులను ప్రేరేపిస్తున్నారని రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దందా అవినీతిపై మొన్న అమరావతిలో ఈనాడు విలేఖరి పై దాడుల్లో పాల్పడడం నిన్న అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధం బహిరంగ సభ కు కవరేజ్ కి అక్కడికి వచ్చిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడులు మరువకముందే మరువక ముందే కర్నూల్ నగర నడిబొడ్డున నగర ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వందలాదిమంది పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తన అనుచరులను ఈనాడు కార్యాలయం పై ఉసిగొలిపి దాడులను ప్రేరేపించడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే పత్రికా వ్యవస్థ పై ఈ విధంగా రాష్ట్రంలో బరితెగించి వైసీపీ ప్రజా ప్రతినిధులు వారి అనుచరులు దాడులకు పాల్పడుతున్న వాటిని అరికట్టాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మినకుండిపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఒకపక్క పోలీస్ వ్యవస్థతో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,కర్షక, విద్యార్థి, యువజన,మహిళ, ప్రజాతంత్ర వాదులను పోలీస్ వ్యవస్థతో అక్రమ అరెస్టులతో కేసులతో భయపెడితు మరోపక్క పత్రిక స్వేచ్ఛలపై ఈ విధంగా తమ పార్టీ గుండాలతో ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పాడెకట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తక్షణమే దాడి పాల్పడిన వైఎస్ఆర్సిపి గుండాలను వారిని ప్రేరేపించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని సిపిఎం డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇలాంటి దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పై ఉందన్నారు.ఈ దాడి సంఘటనను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం తారక రామ్ నగర్ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా, జె.అశోక్,సీపీఎం, సీఐటీయు నాయకులు కొండయ్య, నాగన్న, సుంకన్న, మనోహర్, ప్రభాకర్, గణ మద్దయ్య, సుధాకర్, సురేంద్ర, రాంబాబు, నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## జంటహత్యల కేసులో ఇద్దరికి ఉరిశిక్ష...జిల్లా కోర్టు సంచలన తీర్పు..

- **భార్యను అత్తను హత్య చేసిన కేసులో శ్రవణ్ కుమార్ కు ఉరిశిక్ష**
- **జంటహత్యల కేసులో ఇద్దరికి ఉరిశిక్ష**
- **కర్నూలు జిల్లా కోర్టు సంచలన తీర్పు..**

**కర్నూలు, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):-**


కాళ్ల పారాణి ఆరకముందే నవ వధువును ఆమె తల్లిని దారుణంగా హత్య చేసి, వధువు తండ్రి పై హత్యాయత్నం చేసిన ముద్దాయిలకు శిక్ష

A1) నారపురం శ్రవణ్ కుమార్ @ శ్రవణ్, వయస్సు 26 సం.లు, s/o వరప్రసాద్ @ ప్రసాద్,
A2) నారపురం వరప్రసాద్ @ ప్రసాద్, వయస్సు 62 సం.లు, s/o వెంకట సుబ్బయ్య,
A3) నారపురం కృష్ణవేణి, వయస్సు 52 సం.లు, w/o వరప్రసాద్ @ ప్రసాద్,

...

Kurnool IV town PS Inspector శ్రీ.పి.శంకరయ్య గారు Cr.No.62/2023 U/s 498 (A), 302, 307 R/w 34 IPC గా కేసు నమోదు చేయటం జరిగింది. ముద్దాయిలు ముగ్గురిని 15.03.2023 వ తేదీ అరెస్ట్ చేయటం జరిగింది.

పై కేసులో విచారణ త్వరితగతిన పూర్తి చేసి Kurnool IV town PS Inspector శ్రీ.పి.శంకరయ్య గారు ముద్దాయిల పైన 90 రోజుల లోపు ఛార్జ్ షీట్ వేయడం జరిగినది.

పై కేసును గౌరవనీయులు అయిన నాలుగవ జిల్లా అదనపు కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టు జడ్జి శ్రీమతి G.ప్రతిభా దేవి గారు విచారణ పూర్తి చేసి ఈ రోజు అనగా 21.02.2024 వ తేదినాడు తీర్పు ఇవ్వడం జరిగినది. సదరు తీర్పు ప్రకారం ముద్దాయి A-1 శ్రవణ్ కుమార్ మరియు A-2 వరప్రసాద్ @ ప్రసాద్ కు ఉరి శిక్ష, A-3 కృష్ణవేణికి యావజ్జీవ కారాగార శిక్ష విధించినారు.

కర్నూలు జిల్లా న్యాయమూర్తి సంచలన తీర్పు చెప్పారు. భార్యను, అత్తను హత్య చేసిన కేసులో శ్రవణ్ కుమార్ కు ఉరిశిక్ష విధించారు. జంట హత్యల కేసులో ఇద్దరికి ఉరిశిక్ష, ఒకరికి జీవిత ఖైదును విధిస్తూ కర్నూలు జిల్లా అదనపు జడ్జి తీర్పు చెప్పారు. శ్రవణ్ కుమార్ కు హత్య చేయడానికి సహకరించిన తండ్రి వరప్రసాద్ కు ఉరిశిక్ష, తల్లి కృష్ణవేణికి యావజ్జీవం విధిస్తూ తీర్పు చెప్పింది.ఏడాదిలోపే విచారణ... ముగించి ఈ సంచలన తీర్పు చెప్పారు. గత ఏడాది మార్చిలో ఈ జంట హత్యలు కర్నూలు జిల్లాలో సంచలనం కలిగించాయి. పెళ్లయిన కొద్ది రోజులకే భార్యపై అనుమానంతో భర్త శ్రవణ్ కుమార్ తన తల్లి, తండ్రి సహకారంతో అత్త, భార్యలను చంపేశారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసక్యూటర్ వై. ప్రకాష్ రెడ్డి కేసును వాదించగా కర్నూల్ నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి ప్రతిభదేవి ఈ సంచలన తీర్పు చెప్పారు. గత ముప్పై సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇలాంటి తీర్పు వెలువడడం మొదటిసారి.

## జాతీయ మహిళా కాంగ్రెస్ లోకి మహిళలు చేరిక



**డోన్, ఫిబ్రవరి 21(పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా డోన్ పట్టణం త్రివర్ణ కాలనీ లోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో షాహిన్ తో పాటు పదిమంది మహిళలు కాంగ్రెస్ లోకి చేరడం జరిగింది.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలెం సుజాత రెడ్డి మాట్లాడుతూ మహిళలకు పెద్దపీట వేసే దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని, మహిళలకు భరోసా ఇచ్చే పథకాలను ఇవ్వబోతోందని మరి మహిళలకు భద్రత కల్పించాలంటే కేవలం అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని , మరి మహిళలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఇవన్నీ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాబోయే రోజుల్లో మహిళలకు భరోసా ఇచ్చే విధంగా, వారికి ఉపాధి కల్పించే విధంగా జాతీయ మహిళా కాంగ్రెస్ పోరాడుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్, మహిళలు తార, ఫరీదా, లక్ష్మి ,జానకి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం పై తీవ్రంగా ఖండిస్తూ రాస్తా రోకో -ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల, ఫిబ్రవరి 21(పీపుల్స్ మోటివేషన్):**



ఇటీవల కర్నూలు నగరంలో ఈనాడు కార్యాలయం పై వైసీపీ పార్టీకి చెందిన గుండాలు చేసిన దాడిని ప్రజాస్వామ్యం పై చేసిన దాడిగా పరిగణించి వైసీపీ గుండాల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాల ని నంద్యాల ఎమ్మార్వో కి వినతిపత్రం పత్రాన్ని అఖిలపక్ష నాయకులతో కలిసి అందించి ఎమ్మార్వో ఆఫీసు ఎదుట రాస్తా రోకో చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నట్టు రాష్ట్రంలో ప్రతి రోజు ఏదో ఒక మూల విలేకరుల పై దాడులు జరగడం సిగ్గుచేటన్నారు.విలేకరుల పై దాడులనేవి ప్రజాస్వామ్యానికి హానికరమని ఈ దాడులు నియంత పాలన వైపు తీసుకువెళ్తాయని అన్నారు.గతంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సీబీఐ వచ్చినప్పుడు కూడ ఇదే కర్నూలులో వైసీపీ పార్టీ గుండాలు విలేకరుల పై దాడులు చేశాయని అన్నారు, అప్పుడే పోలీసులు కఠిన చర్యలు తీసుకొని ఉంటే ఈ రోజు విలేకరుల పై దాడులు జరిగేవి కావన్నారు.ఇటీవల సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి మరువకముందే మరొక దాడి జరగడం బాధాకరమని వెంటనే ఈ దాడులకు పాల్పడ్డ గుండాలను వెంటనే కఠినంగా శిక్షించాలని ఎన్ఎండి ఫిరోజ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నంద్యాల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు, ప్రజాస్వామ్యవా దులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మాతృభాషా దినోత్సవం

**డోన్, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**

డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన అమ్మ భాష కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను గుర్తుచేసుకుంటూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెహ్రూ నగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డా.సురేష్ బాబు, తెలుగు ఉపాధ్యాయులు దేవేంద్రప్ప మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగంచేసిన చరిత్ర తెలుగువారిదైతే, భాష కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర బంగ్లాదేశ్ ప్రజలదన్నారు. మతం తో సంబంధం లేకుండా బెంగాలీ అంటే బంగ్లా దేశీయులకు తమ భాష అంటే అమితమైన ప్రాణం. అధికసంఖ్యాక ప్రజలు మాట్లాడే ఈ భాషను పక్కన బెట్టి 1948 మార్చి 21న ఉర్దూను దేశానికి ఏకైక అధికారభాషగా ప్రకటించారు ఆనాటీ పాలకులు. ప్రజల నిరసనలు ఉవ్వెత్తున లేచాయి. విద్యార్థులు, మేధావులు మూకుమ్మడి నిరసనలకు దిగినారు. దేశంలో అత్యధికులు మాట్లాడే బెంగాలీ ని అధికార భాషగా గుర్తించి, ఉర్దూను రెండో అధికార భాషగా చేసుకోవాలని వారు ఒత్తిడి చేసినారు. ప్రభుత్వం వీరి మాట వినలేదు. ఉద్యమాన్ని కర్కశంగా అణచివేయటానికి ప్రయత్నించారు. ఈ క్రమంలోనే 1952నాటికి భాషోద్యమం తీవ్ర రూపం దాల్చింది.1952 ఫిబ్రవరి 21న బారీ ఆందోళన నిర్వహించాలని డాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిర్ణయించారు. సర్కారు అనుమతి ఇవ్వలేదు. 144సెక్షన్ విధించింది. దాన్ని ఉల్లంఘించిన విద్యార్థులను అరస్ట్ చేయించింది ప్రభుత్వం. అయినా ఆరోజు విద్యార్థులు వెనక్కి తగ్గలేదు. పోలీస్ వారి నిరోధకాలను దాటుకొని తూర్పు బెంగాల్ అసెంబ్లీ భవనానికి చేరుకున్నారు. అందులోకి వెళ్ళటానికి ప్రయత్నించగా,పోలీసులు కాల్పులకు తెగబడ్డారు. డజన్ల మంది విద్యార్థులు బలైనారు. ఈ మారణ కాండతో భాషోద్యమం రక్తసిక్త మైంది. ఫలితంగా ప్రభుత్వంపై స్థానికుల్లో వ్యతిరేకత తీవ్రమైంది. పాలకులు దిగివచ్చారు.1956లో బెంగాలీని అధికార భాషగా గుర్తించినారు. ఈ విజయానికి తగిన గౌరమిస్తూ...1999 నవంబర్ 17న యునెస్కో ఓ ప్రకటన చేసి, ఫిబ్రవరి 21ని "ప్రపంచ మాతృ భాషా దినోత్సవం"గా జరుపుకోవాలని నిర్ణయించినది.అందుకే ఈ రోజున ప్రపంచదేశాలు వారివారి మాతృ భాషా దినోత్సవాలు జరుపుకుంటారన్నారు. ఈసందర్భంగా సురేష్ బాబు కి శాలువా కప్పి పూలమాల తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రాధ, లీలావతమ్మ, ఆదినారాయణ, భాను ప్రకాష్ రెడ్డి, లక్ష్మయ్య, వెంకట రమణ, సుబ్బారెడ్డి, రవిశేఖర్, వెంకట లక్ష్మి, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, సురేష్,రమేష్, సంజీవరెడ్డి, భారతి, మునిరాజు, ప్రసాద్ రావు మహేష్ అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.



# మీడియా పై ఉక్కు పాదం మోపితే అంతు చూస్తాం...ఏపీఎంఎఫ్






- **పత్రిక కార్యాలయాలు, మీడియా ఛానల్లు, పాత్రికేయులపై జగన్ రెడ్డి దాడులు సహించం**
- **కర్నూలు ఈనాడు కార్యాలయం పై దాడికి నిరసనగా ఆత్మకూరు లో ఏపీఎంఎఫ్ ధర్నా రాస్తారోకో**
- **ధర్నాకు వామపక్షాలు ప్రజాసంఘాల సంఘీభావం**

**ఆత్మకూరు, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్ర రాష్ట్రాన్ని హింసించే పులకేసి చక్రవర్తిల పాలిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆగడాలు మీడియాపై రోజురోజుకు మితిమీరి పోతున్నాయి .అంటూ ప్రజా సంఘాలు వామపక్షాలు పలు సామాజిక వర్గాలు ఆగ్రహించాయి. కర్నూలు ఈనాడు ప్రాంతీయ కార్యాలయం పై పాణ్యం ఎమ్మెల్యే అనుచరులు, ప్రైవేటు గుండాలను ఉసిగొలిపి దాడి చేయించడం ఉమ్మడి కర్నూలు జిల్లా మీడియా చరిత్రలోనే ఒక మాయని మచ్చ అని ఆందోళనకారులు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి పలువురు సంఘీభావం తెలిపి ధర్నా రాస్తారోకోలో పాల్గొన్నారు .సిద్ధం బహిరంగ సభల పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రాంతాలవారీగా తమ గుండాలను ఏర్పాటు చేసి తన ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి అరాచకాలను బయటపెడుతున్న మీడియా సంస్థలపై దాడులు చేయండి అంటూ రెచ్చగొడుతున్నాడని ఈ విధానం జగన్మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు కు దెబ్బ పడుతుందని పలువురు విమర్శించారు. మీడియాపై దాడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం లాంటిదని ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎలా ఎన్నుకున్నారో అదే ప్రజాస్వామ్య బద్దంగా ఇంటికి పంపించాలని మేధావులు పలు రాజకీయ పార్టీ నాయకులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు సామాజిక వర్గ ప్రతినిధులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఏపీఎంఎఫ్ ఆత్మకూరు డివిజన్ శ్రీశైలం నియోజకవర్గ అధ్యక్షులు మగ్బుల్ భాష, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేసు, ప్రధాన కార్యదర్శి డేవిడ్ రాజ్, జిల్లా మీడియా ఇన్చార్జ్ సుధాకర్, కార్యదర్శి నాగరాజు, గౌరవ అధ్యక్షులు శేషు, వలి ఖాన్, అన్వర్,పఠాన్ సల్మాన్ ఖాన్, శివకుమార్, రమణ, ఏపీయూడబ్ల్యూఎఫ్ ప్రతినిధి జోసెఫ్ శేఖర్, సిపిఎం ప్రతినిధి రణధీర్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు ప్రతినిధులు దుర్గయ్య ,అబ్రహం, తదితరులు పాల్గొన్నారు మీడియాపై దాడికి కారకులైన వారిని అరెస్టు చేయాలని, జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వం నుంచి పాణ్యం ఎమ్మెల్యే ను బర్తరఫ్ చేయాలని పలువురు డిమాండ్ చేశారు అనంతరం ఓ వినతి పత్రాన్ని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణ్, కు అందజేశారు.

## పత్రికా స్వేచ్ఛ, పత్రికా విలువలను కాపాడే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి...

- **మీడియా సంస్థలు పత్రిక విలేఖరులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి**
- **జర్నలిస్టుల భద్రతకు నూతన చట్టాలు తేవాలి**

**ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్**

**వైయస్సార్ కడప జిల్లా, ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**

మంగళవారం సాయంత్రం కర్నూలు నగర నడిబొడ్డున రాజ్ విహార్ సెంటర్లోని ఈనాడు కార్యాలయం పై రాళ్ల దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కడప జిల్లా ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి, అనంతరం డిప్యూటీ తాహసిల్దార్ మనోహర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ, గడచిన రెండు రోజుల క్రితం అనంతపురం సిద్ధం సభలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ కృష్ణ పై జరిగిన భౌతిక దాడిని మరువక ముందే, నిన్న కర్నూలు ఈనాడు కార్యాలయం పై వైసీపీ కార్యకర్తల మూకుమ్మడి రాళ్ల దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ చర్యలకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని, ఇప్పటికైనా ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను పత్రికా విలువలను కాపాడే దిశగా అడుగులు వేయాలని ఇలాంటి భౌతిక దాడులు హేయమైన చర్యగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.






## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

- **మాతృభాషను మరిస్తే కన్నతల్లిని మరిచినట్లే**
- **ప్రిన్సిపల్**

**నంద్యాల/రుద్రవరం, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**



మండల కేంద్రం తువ్వ పల్లె సమీపంలోని మాతృభాషను మరిస్తే కన్న తల్లిని మరిచినట్లేనని ఆదర్శ పాఠశాల యందు ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన కిరణ్ కుమార్, వెంకట రమణ అధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు జరిపారు. ఈ సం దర్భంగా బుధవారం గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు జాన కిరణ్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష, తల్లి ఒడే బిడ్డకు తొలి బడి, తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో మాతృభాష కూడా అంతే సహజంగా అబ్బుతుందన్నారు. అప్రయత్నంగా వచ్చేది అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి అని అన్నారు. ఉపాధ్యాయుడు వెంకట రమణ మాట్లాడుతూ అమ్మ భాష మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదని వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలని, మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన ఈ కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ అమ్మ భాష గొప్పభాష అని అమ్మ ప్రేమలా అమ్మ భాష స్వచ్ఛ మైనది అని అన్నారు . ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని ఓడిస్తే విజయం

**- సైకాలజిస్ట్ లక్ష్మీరావు**
**- ఏపీఏ ఇండియా ఆధ్వర్యంలో విజయీభవ సదస్సు**



**గుంటురు,ఫిబ్రవరి21,(పీపుల్స్ మోటివేషన్):**

పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పటిష్ట ప్రణాళికతో సిద్ధమైతే పరీక్షల్లో విజయం ఖాయమని సైకాలజిస్ట్ లక్ష్మీ రావు తెలిపారు. సైకాలజిస్ట్ ల సంఘం ఏపీఏ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం నున్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు విజయీభవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య వక్త లక్ష్మీ రావు మాట్లాడుతూ పరీక్షల సమయంలో కొద్దిపాటి ఒత్తిడి ఉండటం సహజమేనని, మోతాదు మించినప్పుడు మాత్రమే ఫలితాలపై ప్రభావం ఉంటుందని తెలిపారు. ఇతర వ్యాపకాలకు దూరంగా ఉండి, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీఏ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు కఠినంగా ఉన్న సబ్జెక్టు పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. పరీక్షలు చదువులో భాగమని గుర్తించి, వాటిని సానుకూల దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఏపీఏ ఇండియా రాష్ట్ర కోశాధికారి అత్తోట తేజ మాట్లాడుతూ పరీక్ష సమయంలో ఒత్తిడి గురవుతున్న విద్యార్థులకు అండగా ఉండాలని సంకల్పంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ విజయీభవ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఏ ఇండియా సభ్యులు దీనా, రవి ప్రసాద్, ఇంచార్జ్ హెచ్ ఎం సూరపనేని రవి, నళిని, ఉపాధ్యాయులు,150 మంది పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

- **డీఎస్సీ నోటిఫికేషన్ పై హైకోర్టు స్టే**
- **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ పై హైకోర్టులో విచారణ**
- **అయోమయంలో లక్షలాది మంది విద్యార్థులు**




**అమరావతి (పీపుల్స్ మోటివేషన్):**

హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మరియు జస్టిస్ రఘునందనరావు ధర్మాసనం ముందు విచారణ. పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్. ఎస్జీటీ టీచర్ పోస్టులకు బిఈడి అభ్యర్థులను కూడా అనుమతించడం సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకమన్న పిటిషనర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ బీఈడీ అభ్యర్థులను అనుమతించడం వలన లక్షల మంది డిఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్న పిటిషనర్ న్యాయవాది. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు వినిపించారు. ఎస్జీటీ పోస్టులకు బీఈడి అభ్యర్థులను అనుమతించవద్దు అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ జీవో పై స్టే విధిస్తూ ఆదేశాలు జారీచేసింది.

## ఏపీ అభివృద్ధి, పేదల సంక్షేమమే చంద్రబాబు నాయుడు ఆశయం

- **బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో-ప్రవీణ్ కుమార్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 21(పీపుల్ మోటివేషన్):**

సోములవారి పల్లి పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్లో 116వ రోజు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలను అందజేసిన ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వారి సతీమణి మోనికా రెడ్డి,సోదరి హరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి,నందం లక్ష్మీదేవి, బాలు, గంగాధర్, పూల కాజా, మాజీ సీతారాం రెడ్డి, భరత్ రెడ్డి, బెజవాడ సుబ్రహ్మణ%శీ%, ప్రొద్దుటూరు నియోజకవర్గ అబ్జర్వర్ ఏవిఆర్ ప్రసాద్, పెన్నా నగర్ మజీద్, ప్రొద్దుటూరు రూరల్ మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ కోడెల బాబుల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయ భాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాష్ట్రా బిసి సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ , టిఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, 37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్, పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ద్వారకానగర్ కిట్టు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సు%శీ%కర వేణుగోపాల్, 40 పటాన్ కాలేజ్ ఛత్రిగడ్డ భాష,అంగడి శ్రీనివాసుల రెడ్డి,ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్, నంగునూరు పల్లె రామకృష్ణ, ఆచార్ల కాలనీ వీర ప్రతాపరెడ్డి,బండారు గురప్ప,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్ , టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## జగన్ పాలన అవినీతిమయం,దోపిడీ రాజ్యం





**పొద్దుటూరు, ఫిబ్రవరి 21 (పీపుల్ మోటివేషన్):-**

బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెటీ కార్యక్రమంను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కొత్తపల్లె పంచాయితీలో లింగాపురం నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, స్థానిక నాయకులు ఈశ్వరరెడ్డి టి ఆంజనేయులరెడ్డి కిట్టయ్య ప్రతాప్ రెడ్డి చంద్రశేఖరెడ్డి  సాకం సునీల్ రెడ్డి సుబ్బారెడ్డి రామదాసు తనికంటి తిప్పయ్య శేఖర్ బాలుడు కుప్పన్న లక్ష్మిరెడ్డి వీరాంజనేయులు వీరప్రతాప్రెడ్డి చాకలి నారాయణ మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి, వెలువలి ప్రతాపరెడ్డి , రాజుపాలెం మండల మాజీ ప్రెసిడెంట్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, యర్రన్న,తలారిపుల్లయ్య, పాములేటి నరసింహులు శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి రాజుపాలెం శ్రీనివాసులరెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి సాంబశివుడు జక్కా సింగారయ్య చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు చెల్లుబోయిన రామకృష్ణ నక్కలదిన్నె సుబ్బారెడ్డి బిబాబు వివేకానందకాలని శివ శెట్టిపల్లె భాసకర్రెడ్డి  వంగల నారాయణరెడ్డి రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య జిసిపుల్లయ్య నారాయణ సత్యనారాయణ ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ వద్దిరెడ్డి రామామునిరెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య కేశేపల్లి నాగరాజు గూడామల్లి ఈశ్వరరెడ్డి కేశేపల్లి నాగరాజు  మద్దిలేటి రాజుపాలెం సంజీవరెడ్డి ఈశ్వరరెడ్డి నగర్ రామచంద్రారెడ్డి హనుమంతరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ చౌటపల్లె కన్నయ్య నారే ప్రతాప్ వెంకటసుబ్బయ్య నంగనూరుపల్లె రామకృష్ణ వీరుడు వెంకటస్వామి రాచమళ్ళ శ్రీనివాసులు చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి ద్వారకచర్ల రాఘవరెడ్డి భోగాల గంగిరెడ్డి గండ్లూరు రమణ గూడామల్లి రిటైర్డ్ డిఇ శివారెడ్డి మార్తల గురివిరెడ్డి నంద్యాల ముకుందరెడ్డి  చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నక్కలదిన్నె సుబ్బారెడ్డి వద్దిఓబుళేసు దోడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి వెంకటస్వామి బిబాబు చౌటపల్లె రమణారెడ్డి ఈశ్వరరెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయకులు గఫార్ సొద్దలదిన్నె దస్తగిరి ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాకు నూతనంగా అడిషనల్ ఎస్పీ

- శాంతి భద్రతలు కాపాడేందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తాం
- అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎస్.వీరారెడ్డి




**వనపర్తి ఫిబ్రవరి 21 ( పీపుల్స్ మోటివేషన్)**



వనపర్తి అడిషనల్ ఎస్పీ సాయుధ రిజర్వ్ పోలీస్ అధికారిగా ఎస్ వీరారెడ్డి బుధవారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పి రక్షిత కె మూర్తికి పూల మొక్క ఇచ్చి బాధ్యతలు స్వీకరించారు.అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎస్. వీరారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాకు నూతనంగా అడిషనల్ ఎస్పీ సాయుధ రిజర్వ్ పోలీస్ అధికారిగా ఎస్.వీరారెడ్డి హైదరాబాద్ ఇంటలిజెన్స్(ఎల్ ఎస్ డబ్ల్యు) నుండి వనపర్తి జిల్లాకు అడిషనల్ ఎస్పీగా ఏఆర్ గా రావడం జరిగింది.నూతనంగా అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ఎస్ వీరారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా లో శాంతి భద్రతలు కాపాడేందుకు పూర్తిస్థాయిలో పనిచేస్తానని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు.

# "మాతృభాషలను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత"







**నంద్యాల, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**

స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగ ఆధ్వర్యంలో ఈరోజు అనగా ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో నంద్యాల పట్టణ ప్రముఖ న్యాయవాది సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాస మూర్తి ఆచార్యులు, మాతృభాష పరిరక్షణ కార్యదర్శి తెలుగు ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తెలుగు తల్లి కి పుష్పమాలాధారణ, పుష్పా సమర్పణతో కార్యక్రమాం మొదలైంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి ఆచార్య జీ మాట్లాడుతూ భారతదేశం లో కొన్ని వేల సంవత్సరాల క్రితమే నలంద వంటి విశ్వవిద్యాలయంలో చైనా గ్రీకు ఐరోపా వంటి దేశాల నుండి ఎంతోమంది విద్యార్థులు ఈ విద్యాలయంలో విద్యనభ్యసించారని ఆ కాలంలోనే దాదాపుగా పదివేల మంది విద్యార్థులు నలందా విశ్వవిద్యాలయంలో సంస్కృతము ,వ్యాకరణము, వేదాలు, ఉపనిషత్తులు, వంటి గ్రంథాలను చదివి ఆ విజ్ఞానాన్ని తమ దేశాలకు తీసుకుని వెళ్లి వారి దేశాభివృద్ధికి పాటుపడ్డారని, భారతదేశం అతి ప్రాచీన సాంస్కృతిక కళ వైభవ నాగరికతలకు నిలయమని అన్నారు. అందువలన మనము అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా భారతదేశం యొక్క గొప్పతనాన్ని గుర్తించాలని ప్రాచీన విద్యా విధానం, గురుకుల విద్యా విధానం ఎంతో గొప్పదని "పరభాషలను ఎన్నైనా నేర్చుకో కానీ అమ్మ భాషను మరువకూడదు".మనకు ఏమీ తెలియని ఎన్నో విషయాలు అలవర్చుకున్నాము కానీ అన్ని తెలిసిన తర్వాత కూడా కొంత మన వ్యక్తిత్వాన్ని మార్చుకోవడానికి ప్రయత్నం చేయాలి అందుకే తమ కళాశాలలో ఆచార్యజీ, మాతాజీ అని అధ్యాపకులను పిలవాలని విద్యార్థులకు హితబోధ చేశారు. త్యాగయ్య వేమన వంటి ఎంతోమంది మహానుభావులు ప్రాంతీయ భాషల సంస్కృతి వైభవాలకు ప్రయత్నం చేశారని ఆ ప్రయత్నాల ఫలితంగా ఈనాడు మనము జీవిస్తున్నామని కాబట్టి భారతదేశంలోని ప్రాచీన కళారూపాలను కానీ సంస్కృతి ఆచార వ్యవహారాలను ఆచరించడానికి అనుసరించడానికి ప్రదర్శనల రూపంలో తమ కళాశాలలోని విద్యార్థులు నేర్చుకోవాలని అభిలాషించారు. తెలుగు వంటి భాషలు మరుగున పడిపోకుండా మృత భాషగా మారకుండా మనమందరం ప్రయత్నం చేయాలని అన్నారు. ఇప్పటికే ఎన్నో భాషలు అంతరించిపోయాయి తెలుగు వంటి భాషలకు ఆ ప్రమాదం పొంచి ఉన్నది అందువలన నూతన విద్యా విధానంలోనైనా మన ప్రాచీన కళా వైభవం ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రాచీన కళారూపాలు రాముడు, కృష్ణుడు, రావణుడు, హనుమ, జంగమయ్య వేషధారణ వేసిన మొదటి సంవత్సరం విద్యార్థులు విజయకుమార్ పవన్ కళ్యాణ్ పవన్ వెంకట సునీల్ సి . పవన్ లను అభినందిస్తూ వారిని మెడల్స్ తో సత్కరించారు.ముఖ్య వక్తలుగా విచ్చేసిన శ్రీ శ్రీనివాసమూర్తి ఆచార్యులు మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం లో విద్యార్థులు చదువుతూ తెలుగు వంటి మాతృభాషలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని మాతృభాషలో చదివితే చదువుతోపాటు విజ్ఞానము వ్యక్తిత్వము  అలవడుతుందని అన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు మాతృభాష పరిరక్షణ కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలుగు వంటి భాషలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పివి నరసింహారావు వంటి మహానుభావులు అనర్గళంగా దాదాపు 14 భాషలలో మాట్లాడే వారిని అలాంటి గొప్ప వారికి జ్ఞానపీఠ పురస్కారం ప్రకటించడం సంతోషమని రామకృష్ణ విద్యా సంస్థలలో చదువుతూ ఎంతో మంది విద్యార్థులు ఉన్నతమైన పదవులను పొంది తెలుగు వంటి భాషలకు ఎన్నో సేవలు చేస్తున్నారని అన్నారు  వేమన వంటి కవి మన తెలుగు వారు కావడం మన అదృష్టం అని శతక మధురిమ, సహస్రావధానము, తీయనైన తెలుగు మాటలతో కూడిన పాటలు ఎన్నో తెలుగు బాషా సంపదని ఇంగ్లీషు, హిందీ తమిళం కన్నడ వంటి ఎన్నో భాషల పదాలను అవలీలగా తనలో కలుపుకొని జీవ నిత్య నూతనంగా ముందుకు కొనసాగుతుందని అన్నారు. కాబట్టి తెలుగు భాష మధురిమను గుర్తించాలని అన్నారు .కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య ఆచార్యులు మాట్లాడుతూ మాతృభాషలను పరిరక్షించుకొని విస్తృతంగా వ్యాప్తిని చేయడంలో విద్యార్థుల పాత్ర గణనీయమని అన్నారు కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి మాతాజీ మాట్లాడుతూ ఇంగ్లీష్ వంటి భాషలు ఉపాధికి తోడ్పడతాయని కానీ తెలుగు వంటి భాషలు వ్యక్తిత్వాన్ని నేర్పుతాయని ఆ వ్యక్తిత్వంతో మీరు ప్రపంచంలో ఏ ప్రాంతంలో అయినా పర్యటించవచ్చని అన్నారు చిన్నతనంలో ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్ అని మనము రైమ్స్ నేర్చుకొని ఉంటాము కానీ వేమన వంటి కవులు వాస్తవాన్ని ఒక పెద్ద  కొండను చిన్న అద్దంలో చూపించినట్టుగా ఉప్పు కర్పూరానికి ఉన్న వ్యత్యాసాన్ని ఎంతో చక్కగా వివరించి చెప్పారు." తినగా తినగా వేము తీయగా ఉండు" ఇలాంటి అంశాలు మాతృభాష తెలుగు వంటి భాషలోనే ఆ తీయదనాన్ని మాధుర్యాన్ని పొందగలమని అన్నారు.కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన జానపదం ప్రాచీన కళారూపం కోలాటం డాన్సు ను ప్రదర్శించారు. విద్యార్థులు వేసిన ప్రాచీన ఇతిహాసపు కళారూపాలు రాముడు, కృష్ణుడు ,రావణుడు, హనుమ, జంగమయ్య వేషధారణ అందరిని ఆకర్షించాయి.కార్యక్రమంలో ముఖ్య అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగము అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, ఎల్లయ్య, బాలరాజు, సుధీర్ రెడ్డి, మోహన్రావు, వరలక్ష్మి  కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజేపి రాష్ట్ర మహిళా మోర్చ వైస్ ప్రెసిడెంట్‌గా విజయలక్ష్మి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):**



బిజేపి నాయకురాలు డాక్టర్ విజయ లక్ష్మికి  బిజేపి రాష్ట్ర మహిళా మోర్చవైస్ ప్రెసిడెంట్ గా  శిల్పా రెడ్డీ బాధ్యతలు అప్పగించారు. నా పై నమ్మకము వుంచి  నన్ను రాష్ట్ర మహిళా మోర్చ వైస్ ప్రెసిడెంట్ గా  నియమించిందుకు నియమ నిబంధనల తో చిత్త శుద్ది తో పని చేస్తానని రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి, మోర్చ స్టేట్ ప్రెసిడెంట్ శిల్పా రెడ్డీ కి విలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్ పనులుప్రారంభించిన...శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు...

**శ్రీరంగాపూర్/వనపర్తి, ఫిబ్రవరి 21 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీరంగాపూర్ మండలం వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో నడుస్తున్నటువంటి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గం శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి 1.55 లక్షల నిదులు మంజూరు  చేయడం జరిగింది. ఆ యొక్క మంజూరులో భాగంగా.70 లక్షలు రూపాయలు శ్రీరంగాపూర్ పట్టణానికి ఇవ్వడం చాలా గొప్ప విషయం. అందులో భాగంగా ఈరోజు శ్రీరంగాపూర్ పట్టణం లోని పలు కాలనీ లలో ఈరోజు సీసీ రోడ్ల పనులు ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో... మండల కాంగ్రెస్ నాయకులు  మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల లోనే వనపర్తి జిల్లా అభివృద్ధి అంటూ గౌరవ శాసనసభ్యులు శ్రీ మేఘా రెడ్డి గారు ముందంజలో శ్రీరంగాపూర్ మండల కేంద్రం నికి నిధులు మంజూరు చేయడం చాలా హర్షించదగ్గ విషయం. ఎమ్మెల్యే ఇంకా మా శ్రీరంగాపూర్ మండలంలో అభివృద్ధి పథంలో నడిపించాలని. ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి శ్రీరంగాపూర్ మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో... శ్రీరంగాపూర్ మండల జెడ్పిటిసి మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.రాజేంద్ర ప్రసాద్,శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె.ఆశన్న, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, శ్రీరంగాపూర్ పట్టణ కార్యదర్శి మద్దిలేటి, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి తిరుపతయ్య, కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి సురేష్,కుమ్మరి కృష్ణయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ ఫర్ మోడీ యాత్ర

**నర్సంపేట, ఫిబ్రవరి 21(పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట పట్టణంలో బుదవారం రోజున బైక్ ర్యాలీ ఫిబ్రవరి 12న మధురైలో మొదలైన ఈ యాత్ర తమిళనాడు ఆంధ్ర మీదుగా ఈరోజు తెలంగాణలో చేరుకొని 45 రోజుల పాటు 21000 కిలోమీటర్లు ఈ బైక్ ర్యాలీ లో బాగంగా ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదానంతో మధురై నుండి దేశ రాజధాని ఢిల్లీ వరకు ఈ బైక్ ర్యాలీ కొనసాగుతుంది అని దీనిలో భాగంగా బుదవారం రోజున నర్సంపేటకు చేరుకున్న బైక్ ర్యాలీని ఘన స్వాగతం పలికిన భారతీయ జనతా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో బిజెపి యువ మోర్చా కుటుంబ సభ్యులు అందరూ స్వాగతము పలికారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం  అని మాట్లాడుతూ మన ఓటు మన దేశం కోసం, మీ ఓటు మీ భవిష్యత్తు కోసం, యువత ఓటు మహిళల ఓటు మోడీకే మోడీ ఓటు వేయండి అని ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని  మన లక్ష్యం మిషన్ మోడీ 2024 మన సంకల్పం అని అన్నారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నేజగన్, ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి స్వరూప మహిళా నాయకురాలు శైలవాహిని, మామిడి హైమావతి, ఆడెపు సంధ్యారాణి ,కవిత ,పంజాల రాము ,రమేష్ పాండే యువమోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,ప్రధాన కార్యదర్శిలు ఠాకూర్ విజయ్, సింగ్ సామల ప్రవీణ్ కుమార్, కుల హేమంత్, శివమణి, చేను నరేష్, కార్తీక్ రాజ్, ప్రత్యక్ష సింగ్, శ్రీను సుమన్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । ఫిబ్రవరి । 22 । 2024




## స్నానం చేసిన తర్వాత బ్రష్ చేస్తున్నారా..



మనలో చాలామందికి అనేక చెడ్డ అలవాట్లు ఉంటాయి. వాటిలో స్నానం చేశాక బ్రష్ చేయడం కూడా ఒకటి. అలా కూడా చేస్తారా అన్న అనుమానం చాలా మందికి కలిగే ఉంటుంది. మామూలుగా కాలకృత్యాలు తీర్చుకొని బ్రష్ చేసుకున్న తర్వాత స్నానం చేయడం అన్నది కామన్. కానీ కొందరు రివర్స్ గా స్నానం చేసిన తర్వాత బ్రష్ చేస్తూ ఉంటారు. వినడానికి చండాలంగా ఉన్నా కూడా కొందరు ఇలాంటివే ఫాలో అవుతూ ఉంటారు. అయితే అలా స్నానం చేసిన తర్వాత బ్రష్ చేయడం మంచిదేనా అలా చేస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. కొన్ని కొన్ని సార్లు ఆఫీసులకు ముఖ్యమైన పని మీద బయటకు వెళ్తున్నప్పుడు హడావిడిగా, ఏదో ఆలోచనలో ఉండి బ్రష్ చేసుకోలేదనే విషయం మరచిపోయి స్నానం చేసేస్తుంటాం. స్నానం తర్వాత బ్రష్షింగ్ గుర్తొచ్చి అప్పుడు బ్రష్ చేసేసుకుంటాం. ఇది ఎప్పుడో ఒకసారి పొరపాటున జరిగితే పర్వాలేదు కానీ అదే అలవాటుగా మారి తరచుగా జరిగితే మాత్రం చర్మానికి చాలా నష్టం జరుగుతుంది. ఇంతకీ బ్రష్ చేసుకోవడానికి చర్మానికి సంబంధం ఏంటి అనుకుంటున్నారా.. మనం పళ్లు తోముకున్నపుడు బ్యాక్టీరియా నోటి నుంచి చర్మం మీదకు చేరే ఆస్కారం ఎక్కువట. అందువల్ల నోరు చుట్టు, గడ్డం చుట్టు ఇరిటేషన్ రావచ్చు. తర్వాత నెమ్మదిగా అది మొటిమలకు కారణం అవుతుంది. బ్రష్ చేసే సమయంలో చర్మం మీదకు ట్రాన్స్ఫర్ అయిన బ్యాక్టీరియా వల్ల చర్మం మీద పగుళ్లు కూడా ఏర్పడవచ్చు. అందుకే స్నానానికి ముందే బ్రష్ చేసుకోవడం సురక్షితం మరి. ఒక వేళ స్నానం తర్వాత బ్రష్ చేసినా ముఖాన్ని మరోసారి సబ్బుతో లేదా ఫేస్ వాష్‌తో శుభ్రం చేసుకోవడం ముఖ్యం.

## క్యారెట్లు ఆరోగ్య ప్రయోజనాలు..!



క్యారెట్లు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడతాయి. శరీరానికి అవసరమైన అనేక రకాల పోషకాలు ఇందులో లభిస్తాయి. క్యారెట్‌ని ఉపయోగించి అనేక రకాల వంటకాలను తయారు చేయవచ్చు. మీరు దీన్ని మీ ఆహారంలో కూరగాయలు, సలాడ్ లేదా తీపి రూపంలో కూడా చేర్చవచ్చు. క్యారెట్‌లో విటమిన్-ఎ, విటమిన్-సి, పొటాషియం, కాల్షియం, తదితర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల చర్మ సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. క్యారెట్ తినడం వల్ల కలిగే లెక్కలేనన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం. ఈరోజుల్లో తెరపై ఎక్కువ సమయం వెచ్చించడం వల్ల చిన్నవయసులోనే కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో క్యారెట్లను చేర్చుకోవాలి. ఎందుకంటే క్యారెట్‌లో ఉండే విటమిన్-ఎ, లైకోపీన్ కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీ కళ్ళు చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంటాయి. క్యారెట్‌లో కరిగే, కరగని ఫైబర్‌లు రెండూ కనిపిస్తాయి. దీన్ని తిన్న తర్వాత మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. మీరు అవసరమైన దానికంటే ఎక్కువ తినకుండా ఉంటారు. బరువు తగ్గాలనుకునే వారు తప్పనిసరిగా క్యారెట్‌ను ఆహారంలో చేర్చుకోవాలి. క్యారెట్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఎందుకంటే ఇది అధిక ఫైబర్ కంటెంట్ కలిగి ఉంటుంది. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. మీరు తరచుగా మలబద్ధకం సమస్యతో బాధపడుతుంటే, క్యారెట్లు మీ సమస్యను పరిష్కరించగలవు. అధిక బీపీ రోగులకు పోషకాలు సమృద్ధిగా ఉండే క్యారెట్‌లు చాలా మేలు చేస్తాయి. ఇది అధిక రక్తపోటును సాధారణంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో క్యారెట్లు కూడా చాలా సహాయకారిగా ఉంటాయి. దీని కారణంగా మీరు ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చు. మీకు తెలిసినట్లుగా క్యారెట్‌లో అనేక రకాల పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. పొటాషియం, విటమిన్ కె, ఫాస్పరస్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఇందులో ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. క్యారెట్‌లో ఉండే గుణాలు హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు, ఇన్ఫ్లమేషన్‌ల నుండి శరీరాన్ని రక్షిస్తాయి. బీటా కెరోటిన్, లుటిన్, లైకోపీన్, అనేక ఇతర మూలకాలు క్యారెట్‌లో కనిపిస్తాయి. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. కాబట్టి పచ్చి క్యారెట్ తినడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

## పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా ఉపయోగిస్తే..



ఇటీవల కాలంలో చిన్న పెద్ద అని తేడా లేకుండా చాలామంది ఒళ్ళు నొప్పుల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అందుకు గల కారణం ఆహారపు అలవాట్లు అని చెప్పవచ్చు. వెన్ను నొప్పి,కాళ్ళ నొప్పి , తలనొప్పి, శరీరంలో కండరాల నొప్పులు వచ్చినప్పుడు చాలామంది వైద్యుని సంప్రదించడానికి బదులుగా పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్స్ ని ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. ఈ మధ్యకాలంలో చాలామంది ఇలాగే చేస్తున్నారు. ఇలా నొప్పి నివారణ మందులను వాడడం వల్ల ఆరోగ్యం పై దీర్ఘకాలంలో ప్రభావం పడుతుందని చెబుతున్నారు. పెయిన్ కిల్లర్లు రెండు రకాలు. ఒకటి పారాసిటమాల్ ఆధారంగా తయారైనవి. ఇక మిగతావి నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ మందులు. ఇవి చాలా సులభంగా అందుబాటులో దొరుకుతున్నాయి. అందుకే వీటిని వాడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. అయితే మూడు నుంచి నాలుగు నెలల పాటు రోజుకు ఒక గ్రాము కన్నా ఎక్కువ పారాసిటమాల్ పెయిన్ కిల్లర్ తీసుకోవడం వల్ల తీవ్రమైన కాలేయ సమస్యలు, మూత్రపిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందట. ఒక గ్రాము పారాసిటమాల్ తీసుకోవడం వల్ల ఆ ప్రభావం నేరుగా కాలేయం పైనా, మూత్రపిండాల పై పడుతుంది. ఒక గ్రాము పారాసిటమాల్ పెయిన్ కిల్లర్, నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ మందులు చేసేంత హానిని కలిగించవు. కానీ దీనిని కూడా ఎక్కువ కాలం పాటు తీసుకోకూడదు. ఇక నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ ఎక్కువగా తీసుకుంటే. కాలేయానికి గాయం కావడం, పొట్టలో పుండ్లు ఏర్పడడం, గ్యాస్ట్రిక్, అల్సర్లు రావడం, మూత్రపిండాలు తీవ్రంగా నష్టపోవడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే ఇవి మీ అన్నవాహిక దిగువ భాగాన్ని చీల్చే అవకాశం ఉంది. ఈ మందులు రెండు వారాల కంటే ఎక్కువ కాలం పాటు తీసుకుంటే మూత్రపిండాలు శాశ్వతంగా నష్టపోవచ్చు. కాలేయం ఉండే భాగంలో నొప్పి వస్తుంది. కాలేయం సరిగాప పనిచేయకపోవడం వల్ల కాలేయం విడుదల చేసే ఎంజైమ్స్, బిలిరుబిన్ పెరుగుతాయి. కాలేయ పనితీరు తగ్గడం వల్ల రక్తం గడ్డకట్టే సమస్య పెరుగుతుంది. కాలేయం రక్తం గడ్డకట్టే కారకాన్ని అధికంగా విడుదల చేస్తుంది. దీనివల్ల రక్తస్రావం అయ్యే అవకాశం ఉంది. మూత్రపిండాల పనితీరు దెబ్బతిన్నట్లయితే మీకు సాధారణం కంటే చాలా తక్కువ మొత్తంలో మూత్రాన్ని ఉత్పత్తి చేస్తారు. ఇది ఎంతో సమస్యగా మారుతుంది. శ్వాస ఆడక పోవడం, నడుస్తున్నప్పుడు ఊపిరి తీసుకోవడానికి కష్టపడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. పొట్టలో నొప్పి అసౌకర్యంగా కూడా అనిపిస్తుంది. తీవ్రమైన దగ్గు వేధిస్తుంది. దగ్గినప్పుడు రక్తం కూడా పడవచ్చు. అలాగే రక్తపు వాంతులు చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి మీకు ఆరోగ్యానికి సంబంధించిన ఎటువంటి సమస్యలు వచ్చినా కూడా, వైద్యుని సంప్రదించాలి. అంతే కానీ మీకు ఇష్టం వచ్చిన విధంగా ఇలాంటి టాబ్లెట్స్ ఉపయోగించడం వల్ల పైన చెప్పిన విధంగా అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## డయాబెటిస్ పేషెంట్లు వర్షాకాలంలో

### మీ పాదాలను కాపాడుకోండిలా?



డయాబెటిస్ పేషెంట్లు ఎక్కువగా కేవలం ఆహారం విషయంలో మాత్రమే జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. కానీ కేవలం ఒక ఆహారం విషయంలో మాత్రమే కాకుండా ఎన్నో రకాల విషయాలను కూడా జాగ్రత్తలు తీసుకోవాలి అంటున్నారు వైద్యులు. డయాబెటిస్ పేషెంట్లకు ఎక్కువగా పాదాల సమస్యలు వస్తూ ఉంటాయి. ఏదైనా చిన్న దెబ్బ తగిలింది అంటే చాలు తొందరగా మానవు.. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు పాదాల విషయంలో వర్షాకాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి అంటున్నారు వైద్యులు. తడిగా ఉండే ప్రదేశాలలో తిరగడం వల్ల, తేమతో కూడిన వాతావరణంలో ఉండడం వల్ల పాదాలకు ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందట.దీనివల్ల పాదాల్లోని నరాలు దెబ్బతింటాయి. పాదాలకు ఏదైనా దెబ్బలు తాకినా అవి త్వరగా నయంకాక ఇన్ఫెక్షన్ల బారిన పడి పాదాలు తొలగించుకునే పరిస్థితి కూడా వస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు కచ్చితంగా పాదాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా వానాకాలంలో వారు తడి ప్రదేశాలలో తిరగకపోవడమే మంచిది. అయితే ఒకవేళ తడి ప్రదేశాలలో తిరగాలి అనుకున్నవారు బూట్లు చెప్పులు వంటివి తప్పకుండా ఉపయోగించాలి. ముఖ్యంగా బొటనవేలు సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలి. డయాబెటిస్ ఉన్నవారికి పాదాలకు తొందరగా ఎటువంటి దెబ్బ తగిలినా కూడా అది అంత ఈజీగా మానదు. అందుకే పాదాలపై గాయాలు, దెబ్బలు వంటివి రాకుండా జాగ్రత్త పడాలి..పాదాలకు నొప్పి లేదా గాయం తగిలినా వెంటనే వైద్యులను సంప్రదించాలి. పాదాలు ఎప్పుడూ కూడా పొడిగా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి..తేమ లేకుండా జాగ్రత్త పడాలి. మీ పాదాలను గోరువెచ్చటి నీటితో కడిగి వెంటనే తడిని తుడిచేసి మాయిశ్చరైజర్ ను అప్లై చేస్తూ వల్ల పాదాలకు సంబంధించిన సమస్యలు చాలా వరకు రావు. ముఖ్యంగా వర్షా కాలంలో చెప్పులు లేకుండా నడవడం మంచి పద్ధతి కాదు. ఎందుకంటే నేలతడిగా ఉంటే పాదాలపై ఆ ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఆ నీటిలో ఉండే బ్యాక్టీరియా పాదాలకు చేరుతుంది దీనివల్ల ఇన్ఫెక్షన్లు మొదలవొచ్చు. పాదాలకు సంబంధించిన వ్యాయామాలు చేయడం చాలా ముఖ్యం. డయాబెటిక్ రోగులు రోజూ పాదాలలో రక్తప్రసరణను పెంచేందుకు వ్యాయామాలు చేయాలి. పాదాలలో రక్తప్రసరణ పెరిగితే ఇన్ఫెక్షన్, పుండ్లు వంటివి రాకుండా ఉంటాయి. కాబట్టి నడక, సైక్లింగ్ వంటివి చేస్తూ ఉండాలి. పాదాలలో తిమ్మిరి పెట్టడం, జలదిరింపు వంటివి రావడం ఎక్కువ కాకుండా చూసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలు అధికమైతే పాదాలకు తిమ్మిరి పట్టడం, జలదరింపులు రావడం జరుగుతాయి. కాబట్టి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగకుండా జాగ్రత్త పడాలి.

## మహిళల్లో గుండెపోటు కారణాలు...

నేటి వేగవంతమైన ప్రపంచంలో, ప్రతిరోజూ కొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయి మరియు అభివృద్ధి చెందుతాయి. అయితే, శతాబ్దాలుగా మానవాళిని భయపెడుతున్న ఒక వ్యాధి గుండెపోటు.గుండెపోటు అనేది వృద్ధులలో మాత్రమే వచ్చేది, కానీ ప్రస్తుత ఆహారపు అలవాట్లు మరియు ఒత్తిడితో కూడిన సమాజంతో, గుండెపోటులు 30 సంవత్సరాల వయస్సు నుండి ప్రారంభమవుతాయి. కరోనా అనంతరం గుండెపోటు బారిన పడుతున్న మహిళల సంఖ్య 35 శాతం పెరిగినట్టు తెలుస్తోంది. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. ఆహారం, పని భారం మరియు వంశపార్యంపర్యం వంటి గుండెపోటుకు అనేక కారణాలు ఉన్నాయి. పురుషుల కంటే మహిళలకు గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కొన్ని రోజుల క్రితం బాలీవుడ్ నటి సుస్మితసేన్ తనకు గుండెపోటు వచ్చిందని చెప్పింది. అలాగే కన్నడ నటుడు విజయరాఘవేంద్ర సతీమణి స్పందన కూడా గుండెపోటుతోనే మరణించింది. వీళ్లిద్దరు వయసు యాభై ఏళ్ల లోపే. దీన్నిబట్టి మహిళలు కూడా గుండెపోటు విషయంలో అలసత్వం చూపించరాదని తెలుస్తోంది. ఈ వ్యాసం మహిళల్లో గుండెపోటుకు ప్రధాన కారణాలను తెలుసుకోండి. సాధారణంగా గుండెపోటుకు ముందు వచ్చే లక్షణం ఛాతీలో నొప్పి రావడం, ఛాతీ బిగుతుగా ఊపిరాడనట్లు కావడం. కానీ ఒక్కోసారి ఎలాంటి లక్షణాలు కనబడకుండానే గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి చిన్న చిన్న అసౌకర్యాలు ఉన్నా కూడా అలసత్వం వహించకుండా జాగ్రత్త పడటం చాలా ముఖ్యం. మెడ, దవడ, భుజాలు, ఛాతీ భాగంలో నొప్పిగా, అసౌకర్యంగా అనిపిస్తే తేలిగ్గా తీసుకోకూడదు. అలాగే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నా, ఒక చెయ్యి లేదు రెండు చేతులు నొప్పిగా అనిపిస్తాయి. వికారంగా వాంతులు వస్తున్నట్టు అనిపిస్తాయి. ఎలాంటి కారణం లేకుండా చెమటలు పట్టినా, విపరీతమైన అలసట, నీరసం అనిపిస్తుంది. గుండెల్లో మంట ఉన్నా, ఆహారం అరగకపోయినా చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇవన్నీ కూడా గుండెపోటు లక్షణాలు గానే చెబుతున్నారు వైద్యనిపుణులు.స్పాంటేనియస్ కరోనరీ ఆర్టరీ డిసెక్షన్ అనేది రక్తనాళంలో అడ్డుపడటం వల్ల ఏర్పడే అత్యవసర పరిస్థితి. ఫలితంగా, రక్త ప్రసరణ తగ్గిపోతుంది లేదా పూర్తిగా నిరోధించబడుతుంది, ఇది వెంటనే గుండెపోటుకు అవకాశాలను పెంచుతుంది. ముఖ్యంగా కొత్తగా తల్లులైన స్త్రీలలో పురుషుల కంటే స్త్రీలు ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నారని తేలింది. కార్డియాలజిస్టులు దీనిని ఒత్తిడి-ప్రేరిత కార్డియోమయోపతి అని పిలుస్తారు. ఇది పురుషుల కంటే స్త్రీలను సులభంగా ప్రభావితం చేస్తుంది. స్త్రీలు సహజంగా పురుషుల కంటే ఎక్కువ భావోద్వేగాలకు లోనవుతారు. కుటుంబ సంబంధాలలో సమస్యలు, ప్రియమైన వారిని కోల్పోవడం మొదలైనవి వారిని అస్థిరపరుస్తాయి. ఈ పరిస్థితిలో, వారి గుండె రక్తాన్ని పంప్ చేయడానికి చాలా కష్టంగా ఉంటుంది. ఇది గుండెపోటుకు దారి తీస్తుంది. సకాలంలో మరియు సరైన చికిత్సతో, పూర్తిగా కోలుకునే అవకాశాలు ఉన్నాయి. అధిక బరువు ఉన్న స్త్రీలకు, ముఖ్యంగా పొత్తికడుపు చుట్టూ కొవ్వు అధికంగా ఉండటం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. దీని అర్థం సన్నగా ఉన్నవారికి గుండెజబ్బులు ఉండవని కాదు. అధిక రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ మీరు సన్నగా ఉన్నప్పటికీ గుండెపోటుకు కారణమవుతుంది మరియు ధూమపానం చేసే మహిళలకు చాలా ఎక్కువ అవకాశం ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రధాన కారణాలలో మధుమేహం ఒకటి. రక్తంలో ఎక్కువ చక్కెర ధమనులలో మంటను కలిగిస్తుంది, ఎందుకంటే ఇది రక్తంలో ఆక్సిజన్ స్థాయిలను తగ్గిస్తుంది. అదనంగా, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఊబకాయం మరియు అధిక రక్తపోటు మరియు అధిక కొలెస్ట్రాల్ కలిగి ఉంటారు. డాక్టర్ సహాయంతో మీ చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించండి.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన నిఖిల్ దంపతులు

చిన్నారిని ముద్దాడుతున్న ఫోటో షేర్



నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. నిఖిల్ భార్య పల్లవి పండంటి బాబుకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా నిఖిల్ సంతోషం వ్యక్తం చేస్తూ.. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన నిఖిల్ అభిమానులు, ప్రేక్షకులు నిఖిల్ దంపతుల కు శు భాకాంక్షలు చెబుతున్నారు. నిఖిల్ ప్రస్తుతం పాన్ ఇండియా హీరోగా గుర్తింపు ను పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన చేస్తున్న ప్రాజెక్ట్స్ చాలా వరకు పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. అలాగే ఇప్పుడున్న యంగ్ హీరోలలో నిఖిల్ ప్రత్యేక స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. 'కార్తికేయ 2' సినిమాతో ఆయన పాన్ ఇండియా హీరోగా మారారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు' అనే మరో వినూత్న చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో కత్తులు, యుద్ధాలు, గుర్రపు స్వారీ.. ఇలాంటి వన్నీ ఉంటాయనేలా ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు చూస్తుంటే తెలుస్తోంది. ఈ సినిమాతో పాటు ఆయన మరో రెండు మూడు సినిమాలు కమిటై ఉన్నారు. అంతకుముందు తను తండ్రి కాబోతోన్న విషయాన్ని తన భార్య సీమంతపు ఫొటోని షేర్ చేసి మరీ చెప్పిన నిఖిల్.. ఆ తర్వాత పుట్టబోయే బిడ్డ కోసం డైపర్ క్లాస్‌లు నేర్చుకుంటున్నట్లుగా మరో పిక్‌ని షేర్ చేశారు. దీంతో.. ఎప్పుడెప్పుడు గుడ్ న్యూస్ వస్తుందా అని నిఖిల్ ఫ్యామిలీ అండ్ ఫ్యాన్స్ ఎంతగానో వేచి చూస్తున్నారు. ఆ సంతోషకరమైన సమయం వచ్చేసింది. నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొంది.. మరో నూతన స్టేజ్‌కి చేరుకున్నారు.

# మటన్ అమ్మే వ్యక్తిగా దనుష్

ఈ ఏడాది సంక్రాంతికి 'కెప్టెన్ మిల్లర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ నటుడు ధనుష్. ఈ సినిమా అనంతరం తన 50వ సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ తాజాగా ప్రకటించారు. రాయన్ అని ఈ సినిమాకు టైటిల్ పెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మూవీ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో ధనుష్ మాంసం అమ్మేవాడి పాత్రలో కనిపించబోతున్నాడు. సందీప్ కిషన్‌తో పాటు కాళిదాస్ జయరాం కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎ. ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో 2024లోనే విడుదల కానుంది. హీరోయిన్, ఇతర టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.






# విరుష్క దంపతుల కుమారుడు అకాయ్

ఆశీర్వాదం కావాలంటూ కోహ్లీ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో 'అకాయ్' అనే ఈ పేరు వైరల్ అవుతోంది. ఇది ఎవరి పేరో కాదు, ప్రముఖ క్రికెట్ ఆటగాడు విరాట్ కోహ్లి, బాలీవుడ్ నటి అనుష్క శర్మ దంపతులకు పుట్టిన కుమారుడి పేరు 'అకాయ్' అని పేరు పెట్టారు. వారిద్దరికీ ఇది రెండవ సంతానం, ఇంతకు ముందు వారికీ ఒక పాప, ఆమె పేరు వామిక. తమకి ఫిబ్రవరి 15న బాబు పుట్టాడని, అతనికి అకాయ్ అని పేరు పెట్టామని, ఆ బాబుకి అందరి ఆశీర్వాదాలు కావాలని సామాజిక మాధ్యమం ద్వారా వారిద్దరూ చెప్పారు. అయితే తమ ప్రైవేట్ లైఫ్ కి ఎవరూ భంగం కలిగించకూడదు అని కూడా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇంతకీ అకాయ్ అంటే అర్థం ఏమిటి అనేది చాలామందికి కలిగే ప్రశ్న. ఎవరికీ వారు ఆ పదానికి అర్థం ఏమిటనేది వెతుకుతూనే వున్నారు. కొందరు అకాయ్ అంటే శరీరంలేనివాడు అని అర్థం వస్తుందని అంటున్నారు. అలాగే టర్కీ భాషలో 'అకాయ్' అంటే ప్రకాశించే చంద్రుడు అని కూడా అర్థం ఉందని అంటున్నారు. అందుకే తమ కుమారుడికి ఈ పేరు పెట్టారని కూడా కొందరి చర్చ. ఇక సంస్కృతంలో ఈ 'అకాయ్' అంటే అమరుడు, చిరంజీవి అని కూడా అర్థం వుంది అని అంటున్నారు. అకాయ్ అంటే అపరిమిత శక్తి అని కూడా ఒక అర్థం వుంది అంటున్నారు. అలాగే అకాయ్ పేరులో అనుష్కాలోని 'అ', కోహ్లి నుంచి 'క' తీసుకున్నారు అని కూడా ఒక వాదన వినిపిస్తోంది. అయితే 2021లో వీరికి పుట్టిన పాపకి వామిక అని పేరు పెట్టారు, ఆ పేరుకి అర్థం దుర్గామాత అని. ఇప్పుడు 2024లో అకాయ్ పుట్టాడు, అర్థం అందరూ వెతుకుతున్నారు. కానీ ఈ పేరు తామెందుకు పెట్టామో వారే తరువాత వివరణ ఇస్తారేమో చూడాలి. అనుష్క, విరాట్ ల వివాహం 2017లో జరిగింది.



# అవార్డ్ అంటే ఎంతో ఇష్టం అన్న షారూఖ్

దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది.. ఈ అవార్డ్ అంటే నాకు ఎంతో ఇష్టమని బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ అన్నారు దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024 అవార్డుల కార్యక్రమం మంగళవారం రాత్రి ముంబైలో ఘనంగా జరిగింది. భారత సినీ ప్రముఖులతో పాటు బాలీవుడ్ సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఇక ఈ అవార్డుల్లో గత ఏడాది విడుదలైన 'జవాన్', 'యానిమల్' చిత్రాలు పోటీ పడ్డాయి. 'జవాన్' లో నటనకు గాను ఉత్తమ నటుడిగా షారుక్ అవార్డు అందుకోగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన నయనతార ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు. ఇక 'యానిమల్' సినిమాతో కలెక్షన్ల వర్షం కురిపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఉత్తమ దర్శకుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com